www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -98 సోమవారం 7 జులై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ఐరాస భద్రతా మండలి వెంటనే
# సంస్కరించాల్సిందే

### బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ ఘాటు ప్రసంగం




- 20వ శతాబ్దపు టైప్‌రైటర్‌తో 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్ నడవదు: ప్రధాని మోదీ
- ప్రపంచ సంస్థల పనితీరుపై టెక్నాలజీ పదాలతో విమర్శలు
- ఐరాస భద్రతా మండలిలో వెంటనే సంస్కరణలు చేపట్టాలని డిమాండ్
- గ్లోబల్ సౌత్ దేశాల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం
- మోదీ వాదనకు మద్దతు పలికిన బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వా

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ యవనికపై భారత్ గళాన్ని మరోమారు బలంగా వినిపించారు. ప్రస్తుత అంతర్జాతీయ సంస్థల పనితీరు 21వ శతాబ్దపు సవాళ్లను ఎదుర్కోవడానికి ఏమాత్రం సరిపోదని, వాటిలో తక్షణమే సమూల సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. కాలం చెల్లిన పద్ధతులతో ప్రపంచాన్ని నడిపించలేమని స్పష్టం చేస్తూ, తన వాదనకు పదునైన సాంకేతిక ఉపమానాలను జోడించారు. బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు వేదికగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు

2లో



## బీహార్‌ను క్రైమ్ క్యాపిటల్‌గా మార్చారు..
### ఎన్డీయే ప్రభుత్వంపై రాహుల్ ఫైర్



- పట్నాలో వ్యాపారి గోపాల్ ఖేమ్కా దారుణ హత్య
- ఘటనపై రాజుకున్న రాజకీయ దుమారం
- బీహార్‌ను నేరాల రాజధానిగా మార్చారన్న రాహుల్ గాంధీ
- అసెంబ్లీ ఎన్నికల ముందు సర్కార్‌పై విపక్షాల తీవ్ర దాడి
- పోలీసులు రావడానికి రెండు గంటలు పట్టిందన్న తేజస్వి యాదవ్

2లో

## కాంగ్రెస్ పాలనలో ఎరువులకూ కరవు



రాష్ట్రంలో ఎరువుల కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

రైతు భరోసా, రుణమాఫీతో పాటు ఎరువుల కరవు కూడా వచ్చిందని ఆరోపణ

1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల లోటుకు కారణమేంటని ప్రశ్న

ఎరువుల కృత్రిమ కొరతపై వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్

2లో

## ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు
# రవాణా చార్జీలు!

- నెలకురూ. 600
- మూడు నెలలకోసారి రూ.1800 చెల్లింపు
- కి.మీ. కంటే ఎక్కువ దూరంలో
- ఉండే 5వ తరగతిలోపు విద్యార్థులకు వర్తింపు
- 3 కి. మీ. కన్నా దూరంగా ఉండే
- 6,7,8 తరగతుల విద్యార్థులకూ చాన్స్
- కూటమి ప్రభుత్వ సమర్థ విధానం



అమరావతి, **జులై 06 ( ప్రజావినికిడి,)** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంఅధికారంలోకి వచ్చాక కీలకమైన రంగాల్లో విప్లవాత్మక మార్పులకు నడుం బిగించింది. అందులో ప్రధానంగా విద్యారంగంలో మునుపె న్నడూ లేనివిధంగా సరికొత్త విధానాలను అమలు చేస్తోంది. సర్కార్ బడుల్లో చదువుకునే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిం చేలా ఆ రంగంలో అనేక సంస్కరణలను తీసుకువస్తున్నారు. ప్రత్యేకించి ప్రభుత్వ బడుల్లో చదువుకే విద్యార్థులకు మరిన్ని మెరుగైన సౌక ర్యాలు కల్పించాలని ఆశాఖ మంత్రి నారా లోకేష్ యోచిస్తూ ఆ దిశగా సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగానే దూర ప్రాంతాల నుంచి సర్కారడులకు వచ్చే విద్యార్థు లకు రవాణా చార్జీల భారం ఉండకూడదన్న ఉద్దేశంతో వారికి ప్రతి మూడు నెలలకోసారి రవాణా చార్జీలను చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మిగతాది 2లో...



## మస్క్ కొత్త పార్టీ

- బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ఆమోదం కాగానే తెరపైకి మస్క్ పొలిటికల్ ఎంట్రీ
- ప్రజాభీష్టం మేరకే కొత్త పార్టీ అంటున్న టెస్లా అధినేత
- అంత ఈజీకాదంటున్న రాజకీయ విశ్లేషకులు

2లో

## ఇన్ని ఇళ్లు ఇచ్చిన
# చరిత్ర ఎక్కడా లేదు

- ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ
- ఈ ఏడాది రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని వెల్లడి
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఎలాంటి మేలు జరగలేదని విమర్శ

ఖమ్మం **జులై 06 ( ప్రజావినికిడి,)** పేద ప్రజల సొంతింటి కలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం తన సొంత నియోజకవర్గమైన ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఆయన, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మిగతాది 2లో...





## చారిత్రక విజయం

- ఎడ్జ్‌బాస్టన్ కోట బద్దలు
- 337 పరుగుల తేడాతో భారత్ గెలుపు
- పేసర్ ఆకాశ్ దీప్ ఆరు వికెట్ల విజృంభణ
- 1-1తో టెండూల్కర్-అండర్సన్ ట్రోఫీ సమం

2లో

# ఐరాస భద్రతా మండలి వెంటనే సంస్కరించాల్సిందే



**జులై 06 ( ప్రజావినికిడి,)**
సదస్సులో ప్రసంగించిన ప్రధాని మోదీ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వంటి సంస్థల వైఫల్యాన్ని సూటిగా, సునిశితంగా విమర్శించారు. “20వ శతాబ్దపు టైప్‌రైటర్‌పై 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్‌ను నడపడం అసాధ్యం” అంటూ ప్రపంచ సంస్థల కాలం చెల్లిన స్వరూపాన్ని ఎత్తిచూపారు. అంతేకాదు, ప్రపంచంలోని మెజారిటీ దేశాల (గ్లోబల్ సౌత్) వాణికి ప్రాతినిధ్యం వహించని సంస్థలు.. “సిమ్ కార్డు ఉండి కూడా నెట్‌వర్క్ లేని మొబైల్ ఫోన్ల” వంటివని ఆయన సెటైర్లు వేశారు. ఇలాంటి సంస్థల వల్ల ప్రపంచానికి ఒరిగేదేమీ ఉండదని పరోక్షంగా చురకలంటించారు.
ప్రతి వారం కృత్రిమ మేధ వంటి సాంకేతికతలు కొత్త అప్‌డేట్‌లతో వస్తున్న ఈ యుగంలో, సుమారు 80 ఏళ్లుగా కీలక ప్రపంచ సంస్థల్లో ఎలాంటి మార్పులు రాకపోవడం ఆందోళనకరమని మోదీ అన్నారు. ఐరాస భద్రతా మండలితో పాటు ప్రపంచ వాణిజ్య సంస్థ బహుళపాక్షిక అభివృద్ధి బ్యాంకులు వంటి వ్యవస్థల స్వరూపంలో మార్పులు రావాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. గ్లోబల్ సౌత్ దేశాల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు ఈ సంస్థల్లో సరైన ప్రాధాన్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణ మార్పుల నిధులు, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల వంటి అంశాల్లో ఈ దేశాలకు కేవలం హామీలే మిగులుతున్నాయని, ఆచరణలో పురోగతి శూన్యమని విమర్శించారు. ఇటీవల బ్రిక్స్ కూటమిని విస్తరించడం, మారుతున్న కాలానికి అనుగుణంగా మారగలమన్న మన సంకల్పానికి నిదర్శనమని, ఇదే స్ఫూర్తిని ఇతర అంతర్జాతీయ వేదికల సంస్కరణల్లోనూ చూపాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ వాదనకు సదస్సుకు ఆతిథ్యమిస్తున్న బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డ సిల్వా బలమైన మద్దతు పలికారు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం బలంగా ప్రయత్నిస్తున్న దేశాల్లో భారత్, బ్రెజిల్ ముందువరుసలో ఉన్న నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయంగా ప్రాధాన్యం ఏర్పడింది.

# మస్క్ కొత్త పార్టీ



వాషింగ్టన్ **జులై 06 ( ప్రజావినికిడి,) :** అమెరికా అధ్యక్షుడు, బిలీయనర్ అయిన ట్రంప్ ,మరో బిలీయనర్ ఎలన్ మస్క్ మధ్య నడిచిన మాటలు యుద్ధం కాస్త ఇపుడు రాజకీయం రూపంగా మలుచుకున్నది. బిగ్ బ్యూటిఫుల్ బిల్లును ట్రంప్ సర్కార్ ఆమోదించగానే..మస్క్ ‘అమెరికా పార్టీ’ పేరిట నూతన రాజకీయ పక్షాన్ని ఏర్పాటు చేశారు. కోల్పోయిన స్వేచ్ఛను తిరిగి అమెరికా ప్రజలకు అందించడమే తన పార్టీ లక్ష్యమని మస్క్ చెప్పారు. ‘ఇప్పుడు మనం ఏక పార్టీ వ్యవస్థలో జీవిస్తున్నాం. ప్రజాస్వామ్యం లో కాదు. మీ స్వేచ్ఛను తిరిగి మీకు అందజేసేందుకే ఈ రోజు అమెరికా పార్టీ ఆవిర్భవించింది’ అని స్పేస్ ఎక్స్, టెస్లా అధినేత మస్క్ తన సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో తెలిపారు. పార్టీ ఏర్పాటుకు సన్నాహకంగా%% అమెరికా స్వాతంత్ర్యదినోత్సవమైన శుక్రవారం నాడు ఆయన ఎక్స్‌లో ఓ పోల్ నిర్వహించారు. ‘రెండు పార్టీల (కొందరు ఒకే పార్టీ అంటారు) వ్యవస్థ నుంచి మీరు స్వేచ్ఛ కోరుకుంటున్నారా’ అని ఆయన ప్రజలను ప్రశ్నించారు. ఈ సర్వేకు 12 లక్షల మంది అమెరికన్లు స్పందించారు. వీరిలో 65 శాతం మంది మస్క్ పార్టీకి జై కొట్టారు. ఈ నేపథ్యంలో.. ప్రజాభీష్టం మేరకు నూతన రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నానని శనివారం ఆయన ప్రకటించారు.

**ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తి**

తన పోస్ట్‌కు మస్క్ రెండు తలల పామును జోడించి మీమ్‌ను ప్రద ర్శించారు. ‘ఏక పార్టీ పాలనకు స్వస్తి’ అని దాని కింద క్యాప్షన్ పెట్టారు. ఇదిలా వుండగా క్వాంటస్ సంస్థ నిర్వహించిన ఓ సర్వేలో 40 శాతం మంది అమెరికన్లు కొత్త పార్టీపై సానుకూలత వ్యక్తం చేయడం విశేషం. మస్క్ పార్టీకి తప్పనిసరిగా మద్దతు ఇస్తామని 14 శాతం మంది, ఆ అవకాశం ఉన్నదని 26 శాతం మంది చెప్పారు. తాము మస్క్ పార్టీని సమర్ధించే అవకాశం ఉన్నదని రిపబ్లికన్లలో 57 శాతం మంది స్పష్టం చేయడం గమనార్హం. స్వతంత్రులలో 47 శాతం మంది మస్క్‌కు మద్దతు తెలిపారు. అయితే డెమొక్రాట్లలో మాత్రం మస్క్‌కు పెద్దగా మద్దతు లభించడం లేదు. కేవలం ఏడు శాతం మంది మాత్రమే ఆయన పక్షాన నిలిచారు. రెండు పార్టీ ల పైన అమెరికన్లు అసంతృప్తి వ్యక్తం చేయడం మరో ఆసక్తికరమైన పరిణామం. రిపబ్లికన్లు కానీ, డెమొక్రాట్లు కానీ అమెరికా విలువలకు ప్రాతినిధ్యం వహించరని 59శాతం మంది స్వతంత్రులు అభిప్రాయపడ్డారు. ఇక్కడ గమ నించాల్సిన ముఖ్య విషయమేమంటే మరో రాజ కీయ పార్టీ అవసరం ఉన్నదని చెబుతున్న వారం దరూ మస్క్ వైపు లేరు. కానీ ప్రస్తుత రాజకీయ వ్యవస్థతో వారు విసిగి వేసారిపోయారన్న వాస్తవాన్ని ఈ సర్వే ప్రతిబింబిస్తోంది.

# ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు రవాణా చార్జీలు!

(మొదటి పేజీ తరువాయి)
ప్రతి నెలా రూ.600 చొప్పున మూడు నెలలకు రూ.1800లను ఒకేసారి తల్లిదండ్రులఖాతాకు జమ చేయాలని యోచి స్తోంది. వాస్తవానికి పాఠశాలకు దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థు లకు గతంలో కూడా రవాణా చార్జీలు చెల్లించేవిధానం ఉంది. ఏడాది కోసారి ఆ మొత్తాన్ని అందించేవారు. అయితే ఆ విధానం సక్రమంగా అమలుకాకపోవడం కొంతమంది విద్యార్థులకు రవాణా చార్జీలు అందకపోవడం, తదితర కారణాలు వెరసి దూరప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థులు రవాణా చార్జీల భారంతో అనేక ఇబ్బం దులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రత్యేకించి ఏడాదికోసారి మొక్కు బడిగా అందిస్తుండటంతో తల్లితండ్రులు కూడా రవాణా సమస్యలు చుట్టు ముడుతుండేవి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం సర్కార్ బడుల్లో చదువుకునే విద్యార్థులకు రవాణా చార్జీల భారం ఉండకూడదన్న ఉద్దేశంతో ఆ పథకంలో వినూత్న మార్పులను తీసుకువచ్చింది.

**ఆగస్టులో రవాణా చార్జీల చెల్లింపు**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే అర్హులైన విద్యార్థులకు ఆగస్టు నెల చివరలో రవాణా చార్జీలు చెల్లించాలని ప్రభుత్వం యోచిస్తోంది.
ప్రభుత్వ పాఠశాలల్లో చదువునేందుకు నిత్యం దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు రాకపోకలు సాగించే విద్యార్థులకు ఇకనుంచి ప్రతి మూడు నెల్లకోసారి రవాణా చార్జీలను చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసు కుంది. రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల పరిధిలో సుమారు 43 వేల పాఠశాలల్లో 34 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వారిలో 30 శాతం మందికి పైగా పిల్లలు దూర ప్రాంతాల నుంచి నిత్యం పాఠశాలలకు వస్తున్నారు. వారిలో బడి నుంచి కి.మీ. కంటే ఎక్కువ దూరంలో ఉండే ఒకటి నుంచి ఐదో తరగతి పిల్లలు అర్హులుగా గుర్తిం చనున్నారు. అలాగే పాఠశాల నుంచి 3 కి.మీ.కు పైగా దూరం నుంచి రాకపోకలు సాగించే 6, 7, 8 తరగతుల పిల్లలకు రవాణా చార్జీల పథకాన్ని వర్తింపచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ దిశగా అర్హుల జాబితాను సిద్ధంచేయాలని ఇప్పటికే విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, మండల స్థాయిలో ఎంఈవోలకు ఆదేశాలు జారీచేశారు.
పథకం ద్వారా పెద్ద ఎత్తున ఆర్థికఫలాలను అందించారు. తాజాగా కిట్ల పంపిణీ కూడా చేపట్టబోతున్నారు. ఇదే సందర్భంలో వారిపై రవాణా చార్జీలభారం పడకుండా ఉండేలా అందుకు సంబంధించిన మొత్తాన్ని ప్రతి మూడు నెలల కోసారి అందించాలని నిర్ణయం తీసుకుంది. గతంలో ఈ విధానం ఉన్నప్పటికీ కొంతమందికి మాత్రమే మొక్కు బడిగా చెల్లించేవారు. దీంతో నిరుపేద కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. ఈ పరిస్థితి నుంచి విద్యార్థుల తల్లిదండ్రులకు విముక్తి కల్పించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి మూడు నెలల కోసారి రూ.1800 చొప్పున తల్లితండ్రులకు రవాణా చార్జీలను చెల్లిం చాలని నిర్ణయానికొచ్చారు. ఆ దిశగానే ఆగస్టులో అర్హులైన విద్యార్థు లకు రవాణా చార్జీల చెల్లింపు పథకాన్ని వర్తింపచేయాలని ప్రభుత్వం భావిస్తూ అందుకు అవసరమైన ఏర్పాట్లను శరవేగంగా చేపడుతోంది.

### సర్కార్ బడుల్లో చదివే విద్యార్థులకు వర్తింపు

ప్రభుత్వ పాఠశాలల్లో చదువునేందుకు నిత్యం దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు రాకపోకలు సాగించే విద్యార్థులకు ఇకనుంచి ప్రతి మూడు నెల్లకోసారి రవాణా చార్జీలను చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసు కుంది. రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల పరిధిలో సుమారు 43 వేల పాఠశాలల్లో 34 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వారిలో 30 శాతం మందికి పైగా పిల్లలు దూర ప్రాంతాల నుంచి నిత్యం పాఠశాలలకు వస్తున్నారు. వారిలో బడి నుంచి కి.మీ. కంటే ఎక్కువ దూరంలో ఉండే ఒకటి నుంచి ఐదో తరగతి పిల్లలు అర్హులుగా గుర్తిం చనున్నారు. అలాగే పాఠశాల నుంచి 3 కి.మీ.కు పైగా దూరం నుంచి రాకపోకలు సాగించే 6, 7, 8 తరగతుల పిల్లలకు రవాణా చార్జీల పథకాన్ని వర్తింపచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ దిశగా అర్హుల జాబితాను సిద్ధంచేయాలని ఇప్పటికే విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, మండల స్థాయిలో ఎంఈవోలకు ఆదేశాలు జారీచేశారు.

# బీహార్‌ను క్రైమ్ క్యాపిటల్‌గా మార్చారు..

## ఎన్డీయే ప్రభుత్వంపై రాహుల్ ఫైర్



**జులై 06 ( ప్రజావినికిడి,)**
బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన ఓ వ్యాపారి హత్య రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యంపై విపక్షాలు అధికార ఎన్డీయే కూటమిని లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. పాట్నాకు చెందిన వ్యాపారి గోపాల్ ఖేమ్కా హత్య ఘటనతో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఈ ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదివారం తీవ్రంగా స్పందించారు. నితీశ్ కుమార్ ప్రభుత్వంపై విరుచుకుపడుతూ ఎన్డీయే పాలనలో బీహార్ ‘భారతదేశ నేర రాజధాని’గా మారిపోయిందని ఆరోపించారు. “ప్రస్తుతం బీహార్ దోపిడీలు, కాల్పులు, హత్యల నీడన బతుకుతోంది. ఇక్కడ నేరాలు సర్వసాధారణమైపోయాయి, ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది” అని ఆయన ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం నుంచి బీహార్‌ను కాపాడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. మరోవైపు, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ కూడా ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పట్నా నడిబొడ్డున ఈ దారుణం జరిగితే, ఘటనా స్థలానికి పోలీసులు చేరుకోవడానికి రెండు గంటల సమయం పట్టిందని ఆయన ఆరోపించారు. “ఇది చాలా భయంకరమైన సంఘటన. వ్యాపారవేత్తలు బీహార్ విడిచి వెళ్ళిపోవాలని చూస్తున్నారు” అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ హత్యోదంతానికి సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. ఎన్నికల ముందు ఈ ఘటన జరగడంతో, ఇది అధికార కూటమికి రాజకీయంగా ఇబ్బంది కలిగించే అంశంగా మారింది.

# చారిత్రక విజయం

- ఎడ్జ్‌బాస్టన్ కోట బద్దలు
- 337 పరుగుల తేడాతో భారత్ గెలుపు
- పేసర్ ఆకాశ్ దీప్ ఆరు వికెట్ల విజృంభణ
- 1-1తో టెండూల్కర్-అండర్సన్ ట్రోఫీ సమం




బర్మింగ్‌హామ్‌లో బ్లాక్‌బస్టర్ విక్టరీ. యువ పేసర్ ఆకాశ్ దీప్ (6/99) ఆరు వికెట్లతో విజృంభించాడు. సిరాజ్, ప్రసిద్, జడేజా, సుందర్‌లు వికెట్ల వేటలో సమిష్టిగా మెరిశారు. 608 పరుగుల రికార్డు ఛేదనలో ఆతిథ్య ఇంగ్లాండ్ 68.1 ఓవర్లలో 271 పరుగులకు కుప్పకూలింది. 337 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. జెమీ స్మిత్ (88, 99 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో భారత్ విజయాన్ని ఆలస్యం చేశాడు. ఒలీ పోప్ (24), జో రూట్ (6), హ్యారీ బ్రూక్ (23), జెమీ స్మిత్ వికెట్లతో టీమ్ ఇండియా విజయానికి ఆకాశ్ దీప్ మార్గం సుగమం చేశాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు చేయగా.. రెండో ఇన్నింగ్స్‌ను 427/6తో డిక్లరేషన్ ఇచ్చింది. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 407 పరుగులే చేసిన సంగతి తెలిసిందే. టెస్టు క్రికెట్ చరిత్రలోనే ఓ మ్యాచ్‌లో 250 ప్లస్, 150 ప్లస్ పరుగులు నమోదు చేసిన తొలి బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పిన శుభ్‌మన్ గిల్ ఎడ్జ్‌బాస్టన్‌లో ‘ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్’గా నిలిచాడు. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌కు ఇది తొలి విజయం కావటం విశేషం. ఐదు టెస్టుల అండర్సన్–టెండూల్కర్ ట్రోఫీలో మూడో టెస్టు జులై 10 నుంచి లార్డ్స్‌లో జరుగనుంది.

# కాంగ్రెస్ పాలనలో ఎరువులకూ కరవు

## రాష్ట్రంలో ఎరువుల కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు కష్టాలు తప్పడం లేదని, రైతు భరోసా, రుణమాఫీ హామీలతో పాటు ఇప్పుడు ఎరువులకు కూడా తీవ్రమైన కరవు ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వ్యవసాయం కోసం అప్పులు తెచ్చినా, కనీసం ఒక ఎరువుల బస్తా కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన తీవ్రంగా విమర్శించారు.
రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల లోటు ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మార్కెట్‌లో కేవలం రూ. 266కు దొరకాల్సిన యూరియా బస్తా ధర ఇప్పుడు రూ. 325కి పెరిగిందని, ఈ ధరల పెరుగుదలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.
కొంతమంది కావాలనే కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. దీని వెనుక ఎవరున్నారో తేల్చేందుకు తక్షణమే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని కేటీఆర్ అన్నారు.

# అల్పపీడన ద్రోణి ప్రభావం..

## తెలంగాణలో 3 రోజులపాటు వర్షాలు



హైదరాబాద్:**జులై 06 ( ప్రజావినికిడి,)**
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణితో రాష్ట్రంలో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సోమవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటు మరో రెండు రోజులు రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# ఇన్ని ఇళ్లు ఇచ్చిన చరిత్ర ఎక్కడా లేదు



(మొదటి పేజీ తరువాయి)
పేద ప్రజల సొంతింటి కలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం తన సొంత నియోజకవర్గమైన ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఆయన, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.
తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరంలోనే రూ.22,500 కోట్ల భారీ బడ్జెట్‌తో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని భట్టి తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఒకేసారి ఇన్ని గృహాలు కేటాయించలేదని ఆయన పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదల కోసం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ఆయన విమర్శించారు. తాము రైతు భరోసా కోసం రూ.17,500 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు.
ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ, రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగుల కోసం రూ.8 వేల కోట్లతో ‘రాజీవ్ యువ వికాసం’ పథకాన్ని, డ్వాక్రా మహిళలకు రూ.లక్ష కోట్లతో రుణ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని భట్టి విక్రమార్క వెల్లడించారు.
అనంతరం, మధిర పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ.6.45 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంబారుపేట పెద్ద చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంతో పట్టణానికి కొత్త శోభ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# దేవాలయాల అభివృద్ధికి సహకరించండి

## సంతోష్ రాజు




**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లో త్రిశక్తి నల్ల పోచమ్మ దేవాలయానికి ఓంకారం సంతోష్ రాజు ధర్మపత్ని వీణ 25 వేల రెండు రూపాయలు ఆలయ అభివృద్ధి కోసం విరాళం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంతోష్ రాజు మాట్లాడుతూ, హిందువుల దేవాలయాలకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాముఖ్యత ఉందని వాటిని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మన హిందువుల పై ఉందన్నారు.ఎక్కడ చిన్న దేవాలయం ఉన్న దానిని స్థానికంగా ఉన్న ప్రజలు పలుకుబడి ఉన్న మహానుభావులు ఆలయ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు.మన దేశంలోని చిన్న పెద్ద దేవాలయాలకు ఒక్కొక్క దేవాలయానికి ఒక్కొక్క ప్రత్యేకత ఉందని దేవతలు ప్రత్యక్షమై ప్రజల మొక్కులను తీర్చిన ఆలయాలు ఎన్నో ఉన్నాయన్నారు. అందుకోసమే ప్రతి హిందువు తన సంపాదనలో 10 శాతం దాన ధర్మాలకు, దేవాలయాల అభివృద్ధికి కేటాయించాలని కోరారు.ఈకార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గడ్డం సాయికిరణ్, అధ్యక్షులు సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి,హరీష్ చారి,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది.. :ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని లెక్చరర్స్ కాలనీ నివాసం ఉండే యాశ్వసిన్(9 సంవత్సరాలు)పుట్టినప్పటి నుంచి ఎదుగుదల లేని సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అట్టి చిన్నారికి ఇంజక్షన్లు అవసరం ఉన్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,10,000(ఒక లక్ష పదివేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ,పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.



చిన్నారి తండ్రి క్రాంతి కుమార్ కు1,10,000 రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి

# అక్రమ నిర్మాణం పై చర్యలు ఉండవా.?

- కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్,ఏసీబీ డ్యూటీ మరిచారా..?
- అక్రమ నిర్మాణాలపై చర్యలకు లంచాలు అడ్డు వస్తున్నాయా..?
- జిహెచ్ఎంసి నియమ నిబంధనలు తుంగలో తొక్కుతున్న
- కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి కృష్ణమోహన్..
- అక్రమ నిర్మాణాలకు అండగా కాప్రా సర్కిల్ ఏసిపి..సిబ్బంది..



**ప్రజావినికిడి,(నాచారం):**
కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. స్థానిక నాయకుల పేరు చెప్పి అక్రమ నిర్మాణాలను జోరుగా చేస్తున్న పట్టించుకునే నాధుడు లేకుండా పోయారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అధికారులు సిబ్బంది ఏకమై అందిన కాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కేవలం నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేయకుండా అక్రమ నిర్మాణదారులతో అంతర్గత ఒప్పందాలు చేసుకొని అందిన కాడికి దండుకోవడమే లక్ష్యంగా పెట్టుకొని సిబ్బంది అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికుల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాచారం, మల్లాపూర్, మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ముందుగానే అక్రమ నిర్మాణదారులతో సెటిల్మెంట్ చేసుకొని రెండు నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేయకుండా మౌనంగా ఉండడం అధికారుల అవినీతిని బహిర్గతం చేస్తున్న ఉన్నత అధికారులు నిమ్మకు నేరేతనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నాచారం డివిజన్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదని ఒకసారి ఎసిపి సెలవుల్లో వెళితే ఏసీపి రాగానే సెక్షన్ ఆఫీసర్ సెలవుల్లో వెళ్లడం చైన్ మెన్ లు ఏరియాలు మారడం అసలు నోటీసులు ఇచ్చారో లేరో అన్నది కూడా స్పష్టంగా చెప్పలేని దుస్థితిలో కాప్రా సర్కిల్ పాలన సాగుతోంది. ఇలాంటి అవినీతి అక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించవలసిన జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ అసలు పట్టించుకోవడంలేదని ఇప్పుడు నోడల్ అధికారిగా డిప్యూటీ కమిషనర్లు ఉండి కూడా అక్రమ నిర్మాణాలను కూల్చి వేయకుండా వాటికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ కోట్లు సంపాదిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి అవినీతి అధికారులపై ఏసీబీ అధికారులు దాడులు చేస్తే భారీ స్థాయిలో అవినీతికి కట్టడి చేయవచ్చునని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. నాచారం డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో పక్కింటి నెంబర్ 4%-7-%15/3/ఎ లో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ దుకాణాలు ఏర్పాటు చేస్తూ అక్రమ అంతస్తులు నిర్మించిన నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేయకుండా అధికారులు మేనేజ్ చేయడం వెనక లంచాలే కారణమన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైన డిప్యూటీ కమిషనర్ జగన్ స్పందించి ఈ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



### జిహెచ్ఎంసిలో అధికారులు లంచాలకే పరిమితమయ్యారా.?

జిహెచ్ఎంసిలో విధులు నిర్వహించే అధికారులు,సిబ్బంది ప్రభుత్వాన్ని నియమ నిబంధనలను పక్కనపెట్టి కేవలం లంచాలకే పరిమితమయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. రేవంత్ రెడ్డి సర్కార్ లో పూర్తి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని లంచాలు తీసుకొని మౌనంగా ఉంటున్నారని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే చర్యలు తీసుకోకుండా లంచాలు తీసుకొని ప్రభుత్వ నిబంధనలు అమ్ముతున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిహెచ్ఎంసిలో విజిలెన్స్ విభాగం ఉండి కూడా వ్యర్థంగా మారిందని విజిలెన్స్ అధికారులు అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించే అధికారులతో చేతులు కలిపి అక్రమ నిర్మాణాలను భారీగా ప్రోత్సహిస్తున్నారన్న విమర్శలు జోరుగా ఉన్నాయి.ఇప్పటికైన ముఖ్యమంత్రి స్పందించి జిహెచ్ఎంసిలో భారీగా జరుగుతున్న అవినీతి అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలి

**ప్రజావినికిడి,(అంబర్ పేట్):**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ చట్టాలను వెంటనే రద్దు చెయ్యాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. ఆదివారం రోజు జరిగిన అంబర్ పేట్ జోన్ ఆఫీసులో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం. వెంకటేష్ మాట్లాడుతూ, కేంద్రంలోకి మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గంపై తీవ్రమైన దాడి చేస్తూ ఉన్నాడు.బాబా సాహెబ్ అంబేద్కర్ కార్మికుల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తే.ప్రస్తుతం ఉన్న బిజెపి మోడీ నాయకత్వంలో ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల అయినా అంబానీ ఆదానిలా కోసం కార్మిక చట్టాలు మారుస్తూ కార్మికులకు హక్కు లేకుండా చేస్తున్నాడు.ఎనిమిది గంటల పని విధానం రద్దు చేసి 12 గంటలు పని చేయాలని కార్మికులపై ఒత్తిడి చేస్తున్నాడు.ప్రభుత్వ రంగంలోని రైల్వే,పోస్టల్, బ్యాంకింగ్ నవరత్నానీలో కంపెనీలైన 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీ చేయకుండా తక్కువ వేతనాలతో కాంట్రాక్ట్ పద్ధతిలో పనులు చేపడుతూ ఎస్సీ ఎస్టీ బీసీల హక్కులపై దాడి చేస్తున్నాడు. ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతా ఉంటే మన దగ్గర పెట్రోలు,డీజిల్, గ్యాస్,రేట్లు పెరుగుతున్నాయి. ఇవన్నీ ప్రజలకు అర్థం కాకుండా ఉండడానికే మత రాజకీయాలు చేస్తున్నారూ కార్మికులకు,రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్లా చట్టాలని వ్యతిరేకిస్తూ జూలై 9వ తేదీన కార్మిక సంఘాల పిలుపు ను అందుకొని దేశవ్యాప్త సమ్మె లో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశాడు.ఈ సందర్భంగా మహేందర్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టడం జరిగింది. అంబర్ పేట్ లో సిపిఎం పార్టీ నిత్యం ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మూసి పరివాహక ప్రాంత ప్రజల్ని ఇండ్లను కూల్చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం భూములు గుంజుకునే ప్రయత్నంలో భాగమే ఈ సుందరీ కరణ అని అన్నారు.ఈ సమావేశాల్లోనే నూతన కమిటీ ఎన్నిక జరిగింది.మరోసారి అంబర్ పేట్ సిపిఎం పార్టీ కన్వీనర్ గా మహేందర్ ఎన్నుకోవడం జరిగింది కమిటీ సభ్యులుగా జి. రాములు,ఎల్ సోమయ్య,షబానా బేగం,యండి అఖిల్,బి సుబ్బారావు, నాగేందర్,నిరంజన్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో అంబర్ పేట్ పార్టీ సభ్యులు నగర కమిటీ సభ్యురాలు వరలక్ష్మి ఏసు వై శీను తదితరులు పాల్గొన్నారు.




# మాకొద్దు బాబోయ్ ఈ పావురాల స్కూల్..




- రాత్రి అయిందంటే చాలు కుప్పలు తెప్పలుగా పావురాల గుంపులు..
- పాఠశాలను చుట్టేస్తూ ఉండిపోతున్నాయి..
- భయాందోళన చెందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు..
- చర్మ వ్యాధులు వస్తున్నాయంటూ తల్లిదండ్రుల ఆవేదన..
- పావురాల నియంత్రణకు యజమాన్యం చర్యలు తీసుకోవాలి..
- షాద్ నగర్ పట్టణంలోని ఢిల్లీ వరల్డ్ స్కూల్ పరిస్థితి..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మాకు వద్దు బాబోయ్ ఈ పావురాల స్కూల్.. చిన్నారులకు చర్మవ్యాధులు వస్తున్నాయంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందల మంది విద్యార్థులు ఉండే పాఠశాల పరిశుభ్రంగా ఉండటంతో పాటు పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండాలని నిబంధనలు ఉన్నప్పటికీ పాఠశాల యజమాన్యం మాత్రం అవేమి పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజుల నుండి పాఠశాల భవనం చుట్టూ పావురాలు గుంపులు గుంపులుగా వచ్చి ఉంటుండడంతో విద్యార్థులకు క్రమంగా చర్మవ్యాధులు ప్రబలుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో వేయ ప్రాయాసాలకు ఓర్చుకొని విద్యార్థులను సంపూర్ణ ఆరోగ్యంతో పాఠశాలకు విద్య నేర్చుకున్న అందుకు పంపిస్తే రోగాలను కొని తెచ్చుకోవాల్సి వస్తుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల భవనం వద్దకు పావురాలు రాకుండా యజమాన్యం నియంత్రణ చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో విద్యార్థులను మన స్కూలుకు బదులయించడం జరుగుతుందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

# పెద్ద చెరువు సమీపంలోని క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..

**ప్రజావినికిడి,(మీర్పేట్):**

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పెద్ద చెరువు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న క్రీడా ప్రాంగణాన్ని మహేశ్వరం ఎమ్మెల్యే,మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు.ఈ ప్రాంగణంలో వాలీబాల్ కోర్టు,క్రికెట్ మైదానం,వాకింగ్ ట్రాక్ వంటి వసతులు నిర్మాణంలో ఉన్న నేపథ్యంలో,అభివృద్ధి పనులను స్వయంగా సమీక్షించారు.అక్కడే ఉన్న క్రీడాకారులతో ముచ్చటిస్తూ,వారు ఎదుర్కొంటున్న అవసరాలు, సౌకర్యాలపై వివరంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా, ప్రాంగణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, సిద్దాల బీరప్ప,మేకల రవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి,ప్రవీణ్, రజాక్,పంతంగి మాధవి,అధికారి డి ఈ వేణుగోపాల్ ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మన ఆలోచన సాధనసమితి కార్యనిర్వాహకుల చైతన్య సదస్సు..

**ప్రజావినికిడి,(నాగోల్):** మన ఆలోచన సాధన సమితి (మాస్) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 37 నియోజకవర్గాల నుండి 135 గ్రామాలకు చెందిన 540 మంది బీసీ కార్యనిర్వాహకుల చైతన్య సదస్సు నాగోల్ లోని మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రధాన కార్యాలయం లో వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమనికి,రాష్ట్ర వ్యాప్తంగా మాస్ గ్రామ బాటలో జెండా ఆవిష్కరణ నిర్వహించిన బీసీ కార్యనిర్వాహకులు, బీసీ యువకులు,బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ కార్యనిర్వాహకులకు స్వాగతం తెలియజేస్తూ సంస్థ యొక్క లక్ష్యాలను, కార్యాచరణను వివరరించారు.




మన ఆలోచన సాధన సమితి సంస్థ యొక్క జెండా రంగులు, కాలచక్రం (లోగో) సంస్థకి నాగోల్ లో శాశ్వత కార్యాలయం 200 మంది కూర్చునే సౌకర్యం గల కాన్ఫరెన్స్ హాల్,బ్యాక్ ఆఫీస్ ఉన్న ఏకైక బీసీ సంస్థ అని వివరిస్తూ, పటిష్టమైన 54 మంది రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగిందని,దాని ద్వారా,ఏప్రిల్ 15, మాస్ ఆవిర్భావ సభ నుండి,కేవలం 2 నెలలో 37 నియోజకవర్గలలో, 135 గ్రామాలలో మాస్ జెండా ఎగరవేయడం గొప్ప విషయంగా, అభివర్ణించడం జరిగింది.తెలంగాణా లో ఉన్న అగ్రకుల పార్టీలకు బీసీలంటే చిన్నచూపు అని,అవి బీసీల పార్టీలు కావని, కావున అన్ని రంగాలలో బీసీలను అణిచివేయడం జరుగుతుంది అని తెలిపారు.తెలంగాణా రాష్ట్రంలో బీసీలను మన ఆలోచన సాధన సమితి (మాస్) రాజకీయంగా, సామజికంగా, ఆర్థికంగా,చైతన్యం పరుస్తూ రాజ్యాధికారం దిశగా తీసుకొని వెళుతుందని తెలియజేయడం జరిగింది.గ్రామాలలో ఉన్న బీసీ కులాలు ఏకమైతే తప్ప పెట్టుబడిదారుల (అగ్రకులాల) రాజకీయ నాయకులను నిలువరించలేం అని ఉద్ఘాటించారు.రాష్ట్రంలో 130 పైగా కులాలున్నప్పటికి ఒకొక్క గ్రామంలో కేవలం 10 నుండి 15 బీసీ కులాలు మాత్రమే ఉంటాయని,ఆయా బీసీ కులాలకు చెందిన వారిమి ఎవరికి వారిగ ఏ కులమైన బీసీలం మనమొకటనే ఆలోచన రేకెత్తించే లక్ష్యంగా భవిష్యత్తులో సర్పంచ్,ఎంపిటీసీ జెడ్పీటీసీ ఎమ్మెల్యే ఎంపీ ఏ స్థానాలలో కూడా ఒక్క ఓసీ కూడా గెలవలేడనే విషయాన్ని మనసులలోకి ఎక్కించడం ద్వారా బీసీ లలో చైతన్యం తీసుకుని వద్దామని చైతన్య సదస్సు కు విచ్చేసిన కార్యనిర్వాహకులకు దిశా నిర్దేశం చేశారు.

ఇంకా వక్తలు, మేధావులు రాష్ట్ర కమిటీ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఎవరూ డిమాండ్ చేయకపోయినా రాజ్యాధికారాన్ని గుప్పిట పెట్టుకున్న అగ్రవర్ణాలు అక్రమంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ లను దోచుకుతింటూ,విద్యా ఉద్యోగాలలో బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.బీసీల చైతన్యం రాజ్యాధికారమే లక్ష్యంగా జరుగుతున్న బీసీ ఉద్యమంలో నవ శకం మొదలైందని,ఈ యొక్క ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలని,తద్వారా 2028 లో బీసీ లదే రాజ్యాధికారం అవుతుందని ముక్త కంఠంతో నినదించారు.బీసీలం ఇంకా రిజర్వేషన్ లు కావాలని కోరుకోవడం మాని అల్ప సంఖ్యాకులు రిజర్వేషన్ లుఅడుక్కునేలా చేద్దామని,బీసీ రాజ్యాధికారం సాధించినప్పుడు అక్రమంగా తీసుకువచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను ఎత్తివేస్తామని తెలిపారు.కులవృత్తులు చేసుకునే బీసీ ల మధ్యన చిచ్చు పెట్టడం ద్వారా రాజకీయ లబ్ధి పొందుతున్న అగ్రవర్ణ పార్టీలు బీసీలను ఏ విధంగా నయవంచన చేయుచున్నరో అర్థమయ్యేలా వివరించారు. భవిష్యత్తులో బీసీలవి కానీ పార్టీలు పెట్టే సభలకు,సమావేశాలకు,ర్యాలీలకు బీసీలు పాల్గొనకుండా కార్యాచరణ మొదలు పెట్టామని భవిష్యత్తులో సర్పంచ్ నుండి ఎంపీ వరకు ఏ పదవి ఐనా ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ లు కాని అన్ని స్థానాల్లో బీసీలే గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ రామ్ షెఫర్డ్,స్టేట్ ఆడిట్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ నూతనకంటి వెంకటేశ్వర్లు, ఫార్మాస్యూటికల్ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వెంకటేశ్వర్లు



వ్యవస్థాపక సభ్యులు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గడ్డం నర్సింహ్మా గౌడ్,దొంత ఆనందం,పూస నర్సింహ్మా గంగపుత్ర, ఉపాధ్యక్షులు నేరెళ్ళ దేవేందర్,తడక యాదగిరి,గుండ్ల ఆంజనేయులు గౌడ్, కోరంగి దుర్గారాణి, విద్యాసాగర్ ముదిరాజ్,పంతంగి వితలయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శులు బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్,గోద మల్లిఖార్జున్ గౌడ్, అధికార ప్రతినిధులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర ఆవుల వెంకట్ యాదవ్, సిలివేరు శంకర్ ప్రజాపతి,కోశాధికార్లు నాంపల్లి రవి ప్రజాపతి, వడ్డేపల్లి దశరథ్ సాగర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు నక్కా కాశీనాథ్,చుక్కల సత్యనారాయణ గంగపుత్ర,ప్రచార కార్యదర్శులు పెద్దవూర బ్రహ్మాయ్య,జక్కుల బాలరాజు యాదవ్, పెండెం లక్ష్మణ్ నేత కోంపోజు నరహరి చారి,శామల యాదగిరి వంశరాజ్,రాష్ట్ర కమిటీ సభ్యులు కేశవ్ గంగపుత్ర,మహంకాళి సదాశివుడు నేత, యారాల






ప్రకాష్ రజక, దువ్వల శ్రీకాంత్ గంగపుత్ర,మారోజు రాజు చారి,గోదా లింగస్వామి గౌడ్, కస్తూరి అశోక్,సుంచు శ్రీనివాస్ నేత, అందెపాటి రమేష్ నాయి,తిరందాసు రమేష్ నేత,దశరథ్ రజక,బీసీ మేధావులు,బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ ఉద్యమ కారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోండి..

### షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు..
### షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఉద్దేశించి భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నాయకుల హెచ్చరికల నేపథ్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఆదివారం షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో సీఐ విజయ్ కుమార్ ను కలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,కాంగ్రెస్ ఆదివాసి విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్,పట్టణ సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి, మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీంలు బిఆర్ఎస్ నాయకులపై ఫిర్యాదు చేశారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో యువనేత అంశంపై మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ప్రస్తావించిన అంశంలో బిఆర్ఎస్ నాయకులు మన్నె నారాయణ యాదవ్,లక్ష్మణ్ నాయక్,పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, సందీప్,సంజు నాయక్, శ్రీనివాస్ తదితరులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు




చేసినట్లు తెలిపారు. 48 గంటల్లో యువనేత పేరు చెప్పకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని బిఆర్ఎస్ నాయకులు జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఈ ఫిర్యాదు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రఘునాయక్ మాట్లాడుతూ,తనకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ నుండి ఏసిపి అధికారి ద్వారా విచారణకు హాజరుకావాలని సమాచారం వచ్చిందని ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే తమ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ చేశారని మీడియాతో పేర్కొనడం జరిగిందని ఓ యువ నేత హస్తం కూడా ఉందని చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.అయితే ఎక్కడ పార్టీ పేరు కానీ ఆ యువనేత పేరు కానీ ప్రస్తావన చేయలేదని కానీ గుమ్మడికాయ దొంగలు అంటే భుజాలు తడుముకున్నట్లు కొందరు బిఆర్ఎస్ స్థానిక నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యేకు అల్టిమేటం ఇవ్వడం వెనుక ఏ నాయకుడి కుట్ర కోణం దాగి ఉందో విచారించాలని ఈ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ప్రజల వ్యక్తిగత విషయాలను ఫోన్ ట్యాపింగ్ చేసి నీచమైన సంస్కృతికి పాల్పడిన వారిపై తాము పోరాటం చేస్తుంటే స్థానిక నాయకులు అడ్డుపడడం వెనుక మతలబు ఏమిటోందని ప్రశ్నించారు. అందుకే ఈ టాపింగ్ అంశంపై జరుగుతున్న రాద్ధాంతం దీని వెనుక ఎవరు ఉన్నారు.అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు జరపాలని తాను కూడా సిట్ అధికారులకు కొన్ని కీలక విషయాలను ఫిర్యాదు చేయబోతున్నట్లు వారు తెలిపారు.స్థానిక పోలీసులు బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో దీనిపై న్యాయపరమైన విచారణ జరపాలని వారు కోరారు. ప్రభుత్వంపై తమకు తగిన నమ్మకం ఉందని తప్పకుండా న్యాయం జరుగుతుందని ఈ అంశంలో ప్రభుత్వం కూడా ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని వారు తెలిపారు.

# ఆవిర్భావ దినం అద్భుతంగా నిర్వహిద్దాం.

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ..




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మాదిగల జాతి పండుగ అయిన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పండగలా ప్రతి గ్రామాల నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ రాగళ్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు.జులై 7వ తేదీన జరిగే ఈ కార్యక్రమాలను గ్రామ గ్రామాన జండా ఆవిష్కరించి ఉద్యమానికి సహకరించిన శ్రేయోభిలాషులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలపాలన్నారు. అదేవిధంగా కుల పెద్దలను కూడా సత్కరించాలని పిలుపునిచ్చారు.షాద్ నగర్ నియోజకవర్గం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను సైతం ఘనంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సత్యం మాదిగ,వెంకటేష్ మాదిగ,ఎర్రోళ్ల సురేష్ మాదిగ,ప్రవీణ్ మాదిగ,చేదురుపల్లి లింగం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పట్టణంలో ఘనంగా డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలు..

-దేశ సమైక్యత కోసం తపించిన మహానేత డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ..

-అన్నారం గ్రామపంచాయతీ గుండ్యా నాయక్ తండాలో అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం





ప్రజావినికిడి,(షాద్ నగర్):

ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,షాద్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి అందే బాబయ్యఈ సందర్భంగా నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,అందే బాబయ్య మాట్లాడుతూ, శ్యాంప్రసాద్ ముఖర్జీ 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడు. హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ, జనసంఘ్ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందినాడు.కలకత్తా విశ్వవిద్యాలయం కులపతిగా పనిచేసిన అశుతోష్ ముఖర్జీ కుమారుడైన శ్యాంప్రసాద్ ముఖర్జీ కోల్కత లోనే ఉన్నత విద్యాభ్యాసం అభ్యసించారు. స్వాతంత్ర్యానికి పూర్వం జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వంలో పరిశ్రమల మంత్రిగా పనిచేశాడు. 1949లో ఢిల్లీ ఒప్పందానికి వ్యతిరేకంగా కాంగ్రెసు పార్టీ నుంచి తప్పుకొని అక్టోబరు 21,1951న జనసంఘ్ పార్టీని స్థాపించి,ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా మే 23, 1953 న మరణించేవరకు కొనసాగినాడు.మనమందరం శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు ముందుండాలని పిలుపునిచ్చారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ పట్టణంలో కాసోజు శివ ఆధ్వర్యంలో 5 వార్డులో,అదేవిధంగా193 పోలింగ్ బూత్ అన్నారం గ్రామం గుండ్యా నాయక్ తండాలో బూత్ అధ్యక్షుడు బొక్క కృష్ణయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల సురేష్,అన్నారం శక్తి కేంద్ర ఇన్చార్జి, రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి సనుగోముల శివశంకర్,రంగారెడ్డి జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్,జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు రోడ్డ ప్రశాంత్,ఓబిసి మోర్చా ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు రెబ్బన మోని విష్ణు, సీనియర్ నాయకులు బొక్క శ్రీనివాస్, మహేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం షాద్ నగర్ పట్టణంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 125జయంతి సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు షాద్ నగర్ మున్సిపాలిటీలో పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో డా:శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్,మఠం రుషికేశ్, షేరి విష్ణువర్ధన్ రెడ్డి,జే నరసింహులు, మల్చలం రాము, రామకృష్ణ,కాసోజు శివ,పసుపుల ప్రశాంత్,నందు,కే ఆంజనేయులు,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం..

### బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి.. నివాళులు అర్పించిన:
### ముచ్చింతల్ అంబేద్కర్ సేవ సమితి సంఘం యువత..



**ప్రజావినికిడి, (శంషాబాద్):జులై 6,** మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి ఈ సందర్భంగా ముచింతల్ అంబేద్కర్ సేవా సమితి సంఘం యువకులు,బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అంబేద్కర్ సేవ సమితి అధ్యక్షుడు జొన్నాడ యాదగిరి,వైస్ ప్రెసిడెంట్ కత్తుల విశాల్ మాట్లాడుతూ అంటరానితనంపై పోరాడి, దేశానికి దశాబ్దాలపాటు సేవలు అందించి,సమాజంలో సమానత్వం కోసం పాటుపడిన గొప్ప నాయకుడు అంటు ఆయన జీవితం గురించి తెలిపారు. అయిన సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు ఆయన అంటరానివారి కోసం సమానత్వం సాధించడానికి అంకితమైన "అఖిల భారత అణగారిన వర్గాల కూటమి" (ఆల్-ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్) స్థాపనకు సహకరించారు.అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ జొన్నాడ యాదగిరి వైస్ ప్రెసిడెంట్ కత్తుల.విశాల్, జే.రాఘవేందర్ (సొసైటీ బ్యాంకు డైరెక్టర్ మరియు మాజీ ఉప సర్పంచ్), బి.పెంటయ్య(మాజీ సర్పంచ్ అలాగే మాజీ బ్యాంకు డైరెక్టర్ ),వి.చంద్రయ్య (మాజీ ఎంపీటీసీ), వి.రాజుచారి(మాజీ వార్డ్ మెంబర్), కె.ప్రశాంత్(మాజీ వార్డ్ మెంబర్), కె.సుభాష్(మాజీ వార్డ్ మెంబెర్),కె.తిరుపతి (గ్రామ ఆలయ కమిటీ మాజీ చైర్మన్), కె.లక్ష్మయ్య, సి.వెంకటేష్, కె.యాదయ్య, జే.శ్రీకాంత్, కె.రూపసాగర్,కె.పృథ్వీ రాజ్,జే.సుందర్ రాజ్, కె.రాఘు,రాకేష్, కె.ప్రదీప్, జే.మహేశ్,జే.అఖిల్ గ్రామ మాజీ సర్పంచులు,బ్యాంకు డైరెక్టర్లు,ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు,కమిటీ సభ్యులు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యాంటీ రాబీస్ వాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..




**ప్రజా వినికిడి,(షాద్ నగర్):**ప్రపంచ జూనోసెస్ డే సందర్భంగా షాద్ నగర్ ఏరియా వెటర్నరీ ఆసుపత్రి నందు నిర్వహించిన యాంటీ రాబీస్ వాక్సినేషన్ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, ముక్కంటి రాజ్,కె సునీత,వంశీ కృష్ణ రెడ్డి వెంకటేష్,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి,ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అందే మోహన్ ముదిరాజ్,మురళీమోహన్(అప్పి) మహబూబ్, దిలీప్,సాయి కుమార్, సాయిలు,ముబారక్ అలీ ఖాన్,తుపాకుల శేఖర్,మణికంఠ, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు ఇస్తామన్న నెలకు 2500 రూ.ల హామీ ఏమయ్యిందో..?

# రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి..

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య
- ముగిసిన వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రంగారెడ్డి జిల్లా 9వ మహాసభలు..

**ప్రజావినికిడి, (షాద్ నగర్):**
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రంగారెడ్డి మహాసభలు ముగిశాయని రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5,6 తేదీలలో రంగారెడ్డి 9వ జిల్లా మహాసభలు షాద్ నగర్ పటణంలోని పెన్షనర్స్ భవనంలో జిల్లా అధ్యక్షులు అంజయ్య అధ్యక్షతన జరిగాయని తెలిపారు. ఈ మహాసభలో వ్యవసాయ కార్మికులకు సంబంధించి పలు తీర్మానాలు ప్రవేశపెట్టి మహాసభ ఏకగ్రీవ ఆమోదం పొందిందని ఈ తీర్మానాలపై భవిష్యత్తు ఉద్యమాలు పోరాటాలు నిర్వహించాల్సిన బాధ్యత రంగారెడ్డి జిల్లా సమితి పై ఉందని ఆయన తెలిపారు. వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను ఆయన తీవ్రంగా ఎండగట్టారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇస్తామన్న నెలకు 2500 నేటికీ ఇవ్వడంలేదని ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే 2500 పేదల అకౌంట్ లో



వెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహాసభ నూతన జిల్లా కౌన్సిల్ ను ఎన్నిక చేసింది 25 కౌన్సిల్ 13 కార్యవర్గం 9 మంది ఆఫీస్ బేరర్స్ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని అధ్యక్షులుగా జే అంజయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శిగా బుద్ధుల జంగయ్య ను మహాసభ తిరిగి అవకాశం ఇస్తూ కార్యనిర్వాక అధ్యక్షులుగా శివాల లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా పాలమాకుల జంగయ్య,శ్రీశైలం యాదవ్,జిల్లెల్ల వెంకటేష్,సహాయ కార్యదర్శిలుగా రమేష్



యాదవ్,స్వరూప జిల్లా కోశాధికారిగా ఎం కృష్ణ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. రంగారెడ్డి జిల్లాలో లో వ్యవసాయ కార్మికులు పేదల పక్షాన ఎప్పటికప్పుడు పోరాటాలు నిర్వహించి సంఘాన్ని విస్తృతపరచాలని ఆయన నూతన నాయకత్వాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం రాములు కే రాజు నాయక్ లింగమయ్య సి యాదయ్య సిబి చంద్రయ్య బాలకృష్ణయ్య యశోద యాదమ్మ తదితరులతోపాటు జిల్లావ్యాప్తంగా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ మండల అధ్యక్షులు దయాకర చారి ఆధ్వర్యంలో
## రేగడి దోసాడ గ్రామంలో బీసీ సేన గ్రామ కమిటీ ఎన్నిక..

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న : బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్..**
**గ్రామ కమిటీఅధ్యక్షులుగా సత్యనారాయణచారీ ఉపాధ్యక్షులుగా కురుమశ్రీశైలం..**





**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**
జిల్లా పరిధిలోని షాబాద్ మండలం రేగడి దోసాడ గ్రామంలో బీసీ సేన గ్రామ కమిటీ ఎన్నికకు ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ పాల్గొని కమిటీని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ కృష్ణన్న గత 45 సంవత్సరాలుగా బీసీల హక్కుల సామాజిక న్యాయం విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీలు అభివృద్ధి సాధించే విధంగా అలుపెరుగని కృషి చేస్తున్నారన్నారు. మండల స్థాయిలో పేద విద్యార్థులకు సంక్షేమ హాస్టల్లో గురుకుల పాఠశాలలు ఉన్నావంటే అది ఆర్ కృష్ణ అన్న కృషి వల్లనే సాధ్యమైందని అన్నారు అదే బాటలో బర్క కృష్ణన్న గ్రామ, మండల,జిల్లా,రాష్ట్ర స్థాయి నుంచి బీసీ సేన కమిటీలు ఏర్పాటు చేసి బీసీలు రాజ్యాధికారం దిశగా పయనించాలని అందుకే మహిళా కమిటీలను సైతం ప్రోత్సహిస్తూ మహిళలకు ప్రాధాన్యత కనిపిస్తున్నామని అన్నారు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని అన్నారు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల ఉపాధ్యక్షులు షాద్నగర్ బీసీ సేన మహిళా జక్కుల జలజ,జయ శ్రీకాంత్, స్రవంతి రాజ్,షాబాద్ యువజన విభాగ అధ్యక్షులు అజయ్ కుమార్ మధుసూదన్, బండ కుమార్,మల్లేష్, మచ్చేందర్ రాఘవేందర్,మహేందర్,విట్టల్ బీసీ సేన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్,సిఎం ఆలోచనలకు అనుగుణంగా..
# చెంచులకు 13 వేల ఇందిరమ్మ ఇండ్లు..

**గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 9 వేల ఇందిరమ్మ ఇండ్లు..**
**మున్ననూర్‌లో మంజూరు పత్రాలు అందజేయనున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..**

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
సమాజంలో అత్యంత వెనుకబడిన చెంచులు దశాబ్దాల పాటు సొంత ఇండ్లకు నోచుకోలేదని వారి సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సాకారం చేస్తుందని రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలోని ఉట్నూరు,భద్రాచలం, మున్ననూర్,ఏటూరు నాగారం నాలుగు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ( ఐటిడిఎ)ల పరిధిలోని 21 నియోజకవర్గాలలో సచ్యురేషన్ పద్ధతిలో 13,266 చెంచు కుటుంబాలను ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో శాశ్వత గృహాలను నిర్మించాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పలు సందర్భాలలో సూచించడం జరిగిందని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అనేక సందర్భాలలో గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి, ముఖ్యంగా వారి నివాస గృహాల నిర్మాణంపై అనేక సూచనలు చేశారని గవర్నర్,ముఖ్యమంత్రి సూచనలు సలహాల మేరకు గిరిజన ప్రాంతాల్లో చెంచులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో భాగంగా సోమవారం నాడు అచ్చంపేట నియోజకవర్గం మున్ననూర్‌లో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి చెంచులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను స్వయంగా తానే అందజేస్తున్నట్లు తెలిపారు. అడవులను నమ్ముకొని జీవించే గిరిజనులలో చెంచులు ఒక జాతి అని. వీరు అడవుల్లో వేటాడటం, అటవీ ఫలసాయం సేకరించి



అమ్ముకొని జీవనం సాగిస్తున్నారని. చిన్నచిన్న గుడిసెలు తప్ప వీరికి పక్కా ఇల్లు ఎలా ఉంటుందో ఊహకు అందని విషయమని,అలా అని ఆ అడవి ప్రాంతాల్ని వదలి వారు బతక లేరు. అందుకే వీరు జీవించే ప్రదేశంలోనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన కూడా చేయలేదన్నారు.

ఉట్నూరు ఐటిడిఎ పరిధిలో (10, 836ఇండ్లు) మంచిర్యాల 157, నిర్మల్ 153, ఆసిఫాబాద్ 3371, బోథ్ 163,ఖానాపూర్ 2257,సిర్పూర్ 227, అదిలాబాద్ 2848, బెల్లంపల్లి 223, భద్రాచలం ఐటిడిఎ పరిధిలో అశ్వరావుపేట 274, మున్ననూర్ చెంచు స్పెషల్ ప్రాజెక్ట్ లో ( 2156)అచ్చంపేట 785,మహబూబ్‌నగర్ 245,పరిగి 63, తాండూర్ 174, కొల్లాపూర్ 105, కల్వకుర్తి 120, వికారాబాద్ 63, దేవరకద్ర 64, నాగార్జునసాగర్ 17, మొత్తంగా 13,266 ఇండ్లను చెంచులకు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు.

ఈ ఏడాది రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని,అయితే ఐటిడిఎ పరిధిలోని గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇండ్ల చొప్పున 8750 ఇండ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. గిరిజన ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిర్మాణ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు.



## సహ భావన టౌన్షిప్ డి బ్లాక్ లో నూతన ఓపెన్ జిమ్ ప్రారంభించిన కార్పొరేటర్ చింతల అరుణ..




**ప్రజావినికిడి,(నాగోల్):**
ఆదివారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని సహ భావన టౌన్షిప్ డి బ్లాక్ లో నూతన ఓపెన్ జిమ్ ప్రారంభించిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, దైనందిన జీవితంలో శారీరకంగా మానసికంగా చురుగ్గా ఉండేందుకు ప్రతిరోజు వ్యాయామం తప్పనిసరి అన్నారు. అందరూ ఈ అవకాశాన్ని చదివినయోగం చేసుకోవాలని సూచించారు. మానసికంగా, శారీరకంగా ఉల్లాసంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు కసరత్తులు చేయాలని కార్పొరేటర్ సూచించారు. డి బ్లాక్ లో మిగతా సమస్యలు తొందరలో పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో డి బ్లాక్ ప్రెసిడెంట్ ధర్మేందర్,వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్,సెక్రెటరీ సునీత,జాయింట్ సెక్రెటరీ వినోద్ కుమార్,ట్రెజరర్ మమత,డైరెక్టర్స్ తుకారాం,గయాన్ చందర్,మౌనిక,నరేష్,అశ్విని,సురేష్ బాబు, భరత్ కుమార్,నరేష్,చందు,నల్ల మునిందర్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ కి నివాళులు అర్పించిన కార్పొరేటర్ పవన్ కుమార్..



**ప్రజావినికిడి,(కొత్తపేట):** ఆదివారం రోజు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా డివిజన్ బిజెపి అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్, కాటవిజయ గౌడ్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొని శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అనంతరం జయంతి సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగారెడ్డి, అశ్విన్ సింగ్ ఠాకూర్, నాయికోటి ప్రదీప్ కుమార్,జస్పాల్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన అజ్వాన్ డేట్స్ & నట్స్ స్టోర్ ప్రారంభోత్సవం..





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని అల్కాపురి క్రాస్ రోడ్స్ దెగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన అజ్వాన్ డేట్స్ %డ% నట్స్ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలోజక్కిడి రఘువీర్ రెడ్డి పాల్గొని సంస్థ చైర్మన్ మహమ్మద్ కుట్టి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని,స్టోర్ ప్రారంభించి, యజమానులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వారి వ్యాపారం బాగా జరగాలని,ప్రజలకు నాణ్యమైన వస్తువులు అందించి వారు అందరి మన్ననలు పొందాలని కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# కాంగ్రెస్ నాయకుల్లారా

# నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడండి..

## భారత రాష్ట్ర సమితి షాద్ నగర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడిన పార్టీ మండలాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, యువ నాయకుడు జూపల్లి శంకర్, యువజన విభాగం నాయకుడు గుండు అశోక్..

- ప్రశ్నిస్తే ప్రతిపక్షాల గొంతు నొక్కుతారా.. ఎంతవరకైనా న్యాయపోరాటానికి సిద్ధమే..
- కేసులు పెడతామంటే భయపడడానికి మేము మీలాగా రాజకీయ నాయకులం కాదు ఉద్యమకారులం..
- కేసులకు భయపడడానికి మేమేమి ప్రభుత్వ ఉద్యోగుల అవతారాలెత్తి డబ్బులు వసూలు చేయలేదు.
- మంది స్థలాలను ఆక్రమించి ఇండ్లు కట్టలేదు..
- తప్పుడు వార్తలు రాస్తే ఇకపై సహించేదే లేదు...
- తప్పుడు వార్తలు రాస్తే న్యాయ పరమైన చర్యలు ఖచ్చితంగా తీసుకుంటాం..
- గత చరిత్ర మొత్తం తవ్వి బయట పెడతాం.. ఆధారాలు బయట పెట్టమంటే... పోలీస్ కేసులంటూ భయపెడతారా..
- మీరే కాదా మా దగ్గర ఆధారాలున్నాయి యువ నాయకుని బండారం బయట పెడతామని ప్రెస్ మీట్ లు పెట్టింది.
- మీరు చేసిన పనుల లాగా అందరూ చేస్తారు అనుకోవడం మీ మూర?త్వం..
- సిట్ అధికారులకు ఏసీపీ అధికారులకు ఉన్న తేడా కూడా తెలియని మీరు నాయకులా?




**ప్రజావినికిడి,(షాద్ నగర్)**

కాంగ్రెస్ నాయకుల్లారా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి,కేసులు పెడతామంటే భయపడడానికి మేమేమీ ప్రభుత్వ అధికారుల లాగా అవతారాలు ఎత్తి డబ్బులు వసూలు చేయలేదని,మంది స్థలాలను ఆక్రమించి ఇండ్లు కట్టుకోలేదని, మేము రాజకీయ నాయకులం కాదు, బీఆర్ఎస్ కార్యకర్తలం అదేవిధంగా ఉద్యమకారులం, ప్రశ్నించిన అంత మాత్రాన ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తూ,క్రిమినల్ కేసులు పెడతామంటూ ప్రెస్ మీట్ లు పెట్టి బెదిరిస్తున్నది మీరు కాదా,సంభోదన బాగుంటే సర్వం బాగుంటుందని,మీరు ఎదుటివారిని గౌరవిస్తే మీకు ఎదుటివారు కూడా గౌరవం ఇస్తారని,మీరు భాష తెలుసుకొని మాట్లాడాలి అంటూ గుమ్మడికాయల దొంగ అంటే మీరే భుజాలు ఎగురేసుకుంటున్నారని భారత రాష్ట్ర సమితి మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ నాయకుల తీరును తీవ్రంగా విమర్శించారు. ఆదివారం రోజు భారత రాష్ట్ర సమితి పట్టణ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ,మీరు కేసులు పెడతామంటే ఇక్కడ ఎవరూ భయపడేది లేదంటూ, ప్రశ్నిస్తే ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని,ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రస్తుత ఎమ్మెల్యే గత నెల 30వ తారీఖున ప్రెస్ మీట్ పెట్టి యువ నాయకుడు,యువ నాయకుడు, బుడబుడక లోడు అంటూ,యువ నాయకుని ఆధారాలు బయటపెడతామని అన్నందుకే కదా ఆ యువ నాయకుని ఆధారాలు బయట పెట్టమని మేము అడిగింది,యువ నాయకుని బండారం బయటపెడతానని ప్రెస్ మీట్ లు పెట్టింది మీరు కాదా అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు.మీరు పెట్టిన ప్రెస్ మీట్ ల ఆధారంగానే కదా మేము ఆ యువ నాయకుని ఆధారాలు బయట పెట్టమని అడిగితే,ఆ విషయాన్ని వేరే రకంగా చిత్రీకరించి ప్రస్తుత ఎమ్మెల్యే కే అల్టిమేట్ ఇస్తున్నామని తప్పుడు వార్తలు ప్రజల్లోకి పంపిస్తూ క్రిమినల్ కేసులు పెడతామంటూ మమ్మల్ని బెదిరించడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారము సిట్ పరిధిలోనిదని, ప్రభుత్వ దర్యాప్తు సంస్థ తన పని తాను చేసుకుంటూ పోతుందని,అసలు సిట్ దర్యాప్తు సంస్థకు ఏసిపి సంస్థకు ఉన్న తేడా తెలియని కాంగ్రెస్ నాయకుల్లారా కొంచెం తెలుసుకొని మాట్లాడండి అని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని తప్పులు చేస్తే మా పార్టీ నాయకుడు అయినా సరే మీరు చర్య తీసుకుంటే మేము స్వాగతిస్తామని అన్నారు.ఎవరికైనా ఏదైనా అన్యాయం జరిగితే చూసుకోవడానికి దర్యాప్తు సంస్థలు, అధికారులు ఉన్నారు కదా,వారి పనులు వారు చేసుకుంటూ పోతూ ఉంటే మీరు అనవసరంగా లేనిపోని రాద్ధాంతం చేస్తూ ఒక యువ నాయకుడు ఫోన్ ట్యాపింగ్ లకు తెర లేపాడు అంటూ, దర్యాప్తు అధికారుల దర్యాప్తు పూర్తి కాకుండానే మీరు ప్రెస్ మీట్ లు పెట్టి మీరు ప్రతిసారి యువ నాయకుని ప్రస్తావన తీసుకువస్తూ ఉంటే ఆ యువ నాయకుడు ఎవరో మేము తెలుసుకోవాలనుకోవడం,మీరు చూయిస్తానన్న ఆధారాలు చూపించండి అని అడగడం మా తప్పా అంటూ కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు.మీరు చేసే తప్పులన్నీ ఎదుటివారు కూడా చేస్తారనుకోవడం మీ అవివేకమని కాంగ్రెస్ నాయకులను ఎద్దేవా చేశారు.

**బీఆర్ఎస్ యువ నాయకుడు జూపల్లి శంకర్ మాట్లాడుతూ,**

వాడెవడు వీడెవడు అంటూ మాట్లాడడం కాంగ్రెస్ నాయకులకే చెల్లిందని,నాయకులు ఎదుటివారిపట్ల హుందాతనంతో వ్యవహరించి ఎదుటివారిని గౌరవించినప్పుడే, మనను కూడా ఎదుటివారు గౌరవిస్తారని యువ నాయకుడు జూపల్లి శంకర్ అన్నారు.యువ నాయకునికి సంబంధించిన ఆధారాలు మీరు చూయిస్తామంటేనే మేము అడిగామని, నియోజకవర్గంలోని ఆరు మండలాలలో సుమారు 2000 మంది యువ నాయకులు ఉన్నారని అందులో ఏ యువ నాయకుడు తెలుసుకోవాల్సిన అవసరం మాకు కూడా ఉందని,అసలు ఆ యువ నాయకుడు ఎవరో తెలిస్తే భయపడాల్సింది మేము కానీ, ఆధారాలు బయట పెట్టడానికి మీరెందుకు భయపడుతున్నారని కాంగ్రెస్ నాయకులను సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలపై బురద జల్లడం,బట్ట కాల్చి ముందరి వారిపై వేయడం మానుకోవాలని హితవు పలికారు. ప్రతిపక్షాలలోని ఎస్సీ ఎస్టీ నాయకులను చిన్నచూపుతో చూస్తూ మాట్లాడడం మీకు సమంజసం కాదని హెచ్చరించారు. అధికార పక్షంలో ఉన్నారు కదా మీరు మా కంటే ఎక్కువ అభివృద్ధి పనులు చేసి చూయించి మా కన్న గొప్ప పేరు తెచ్చుకోవాలని, అంతేకానీ బెదిరింపులకు దిగడం సమంజసం కాదని అన్నారు.అక్రమ కేసులు పెట్టింది మా పార్టీ అని మీరు ఇంతవరకు నిందించారు కదా,మీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్ని అక్రమ కేసులు బలాయించిందో మీరే తెలుసుకోవాలని, మీడియా సమావేశాలలో మాట్లాడేటప్పుడు కాంగ్రెస్ నాయకులు హుందాతనంతో వ్యవహరించాలని హితవు పలికారు. ప్రస్తుత కాంగ్రెస్ నాయకుల తీరు,వారు మీడియా సమావేశాల్లో వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే వారు ఇంకా ప్రతిపక్షంలోనే ఉన్నట్లు, బీఆర్ఎస్ ప్రభుత్వ పక్షంలో ఉన్నట్లు వారు వ్యవహరిస్తున్నారని అన్నారు.ఇంకా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పక్షంలో ఉన్న మీరు ప్రతిపక్షాల ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత మీ పైనే ఉందంటూ, సమాధానాలు ఇవ్వాల్సింది పోయి ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని కేసులు పెడతామంటూ భయపెట్టడం ఎంతవరకు సమంజసం అని,ప్రతి ఒక్కరిని దూషిస్తున్నట్లు మాట్లాడడం మానుకోవాలని కాంగ్రెస్ నాయకులను కోరారు.

**బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు గుండు అశోక్ మాట్లాడుతూ,**

ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఒక యువ నాయకుడు పాత్ర ఉందంటూ ప్రెస్ మీట్ లు పెట్టి మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు, ఆ యువ నాయకుడు ఎవరో బయట పెట్టాల్సిన అవసరం ఉందని,ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయని, అందుకోసం సీట్ ప్రత్యేకంగా పనిచేస్తుందని,కేసులు నమోదు చేయడానికి పోలీస్ స్టేషన్లు ఉన్నాయి,న్యాయాన్ని పరిరక్షించడానికి న్యాయస్థానాలు ఉండగా,ప్రస్తుత కాంగ్రెస్ నాయకులకు ఆ యువ నాయకుని వ్యవహారం ఎవరిచ్చారో,వీరు ఆ విషయాన్ని ఏ దర్యాప్తు సంస్థ నుండి తెలుసుకున్నారు. ఒకవేళ సిట్ దర్యాప్తు సంస్థ కానీ వీరికి ఏమైనా ఆ యువనాయకుని సంబంధించిన ఆధారాలు ఇచ్చిందా ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని గుండు అశోక్,నిన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టిన నాయకులను కోరుతున్నారు. సంబంధం లేని విషయాలతో, అడ్డగోలు వార్తలు రాస్తే సహించేది లేదంటూ, కచ్చితంగా వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని, వార్తలు రాసిన పాత్రికేయునికి న్యాయపరంగానే నోటీసులు పంపించామని, సమాధానం ఇవ్వాల్సింది పోయి క్రిమినల్ కేసులు పెడతామంటూ ప్రెస్ మీట్ లు పెట్టి బెదిరిస్తున్నారని, కేసులకు అస్సలు భయపడేది లేదని, న్యాయపరంగా ఎంతవరకైనా వెళ్తామని అన్నారు. పార్టీలు ఏవైనా ఎమ్మెల్యే అంటే మాకు కూడా గౌరవం ఉందని, ఆధారాలు చూపిస్తామంటేనే ఆధారాలు అడిగామని అంతమాత్రానికే ఎమ్మెల్యేని డామినేట్ చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు.భారత రాష్ట్ర సమితి షాద్ నగర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, జూపల్లి శంకర్,పిల్లి శేఖర్,శీలం శ్రీకాంత్, యువజన విభాగం అధ్యక్షుడు గుండు అశోక్,సందీప్ ఠాకూర్,రాజశేఖర్, సంజయ్ నాయక్, నార్ల శ్రీను,కంది రఘుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపై పొంగుతున్న డ్రైనేజీ

# పట్టించుకోని అధికారులు,,

## జలమండలి అధికారుల నిర్లక్ష్యంతో పాదాచారులు, వాహనాదారుల ఇక్కట్లు..

## రహదారి సమస్యలపై స్పందన లేకపోతే ఇక కాలనీలో పరిస్థితి ఏమిటి..?

**ప్రజావినికిడి,(తార్నాక):**

సికింద్రాబాద్ నియోజకవర్గంలో సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. మున్సిపల్, జలమండలి,విద్యుత్ అధికారులు సమస్యల్ని గాలికి వదిలేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం కోట్లు ఖర్చు చేస్తున్న అధికారులు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అందుకోసమే ఎక్కడి సమస్యలు అక్కడనే వెక్కిరిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి నెలకొన్నదని స్థానిక కార్పొరేటర్లు పట్టించుకోకపోవడంతో అధికారులు మాకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తూ ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. అందులో భాగంగా తార్నాక డివిజన్ పరిధిలోని చౌరస్తా వద్ద రహదారిపై డెక్కన్ హోటల్ ముందు డ్రైనేజీ గత వారం రోజుల నుండి ఏరులై పారుతున్న జలమండలి అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలవారి మెయింటెనెన్స్ లో భాగంగా మ్యాన్ హోల్స్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి అందులో ఉన్న మట్టి తీస్తే ఎక్కడ మ్యాన్ హోల్స్ పొంగే పరిస్థితి ఉండదు కానీ అలా మెయింటెనెన్స్ చేయకుండానే సిబ్బంది అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంతో



డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. రహదారిపై డ్రైనేజీ పొంగడంతో వాహనాదారులకు పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని నడవలేని పరిస్థితి నెలకొన్నదని దానితోపాటు విపరీతమైన దుర్గంధం రావడంతో ముక్కు మూసుకొని వెళుతున్న పరిస్థితి నెలకొన్నది. సరే వర్షాకాలం నిర్వహణ శూన్యం కావడంతో రోడ్ల పరిస్థితి దారుణంగా మారిందని దీనిపై స్థానికులు ఎన్ని ఫిర్యాదులు చేసిన అసలు అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తార్నాక జలమండలి కార్యాలయంలో సిబ్బంది,ఇన్చార్జీలు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమస్య వస్తే పట్టించుకోకుండా కాలక్షేపం చేయడం వాళ్లకు పరిపాటిగా మారింది.అదే ఎవరైనా మామూళ్లు ఇస్తే వాళ్ళ పనులు ఆగమేఘాల మీద సిబ్బంది చేయడంతో పాటు గతంలో అనేక అక్రమ డ్రైనేజీ కలెక్షన్లు,అక్రమ నీటి కలెక్షన్లు ఇచ్చిన ఘనత కూడా ఇక్కడ సిబ్బందికి ఉంది. ఇక్కడ సిబ్బంది గత కొంతకాలంగా ఇక్కడే పాతుకుపోవడంతో వాళ్ళ అవినీతి అంతా ఇంత కాదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైన ఉన్నత అధికారులు స్పందించి తార్నాక రహదారిపై పొంగుతున్న డ్రైనేజీ సమస్యను వెంటనే తీర్చాలని నెలవారి మెయింటెనెన్స్ సక్రమంగా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# అర్థరాత్రి చెట్ల నరికివేత..

# వర్శిటీలో ఉద్రిక్తత

## అర్థరాత్రి చెట్ల నరికివేతతో విద్యార్థుల ఆందోళన

## వర్శిటీ భూములు అన్యాక్రాంతం చేస్తే సహించేది లేదని హెచ్చరిక

## సమాచార లోపంతోనే విద్యార్థుల ఆందోళన అగ్రి వర్శిటీ విసి అల్దాస్ జానయ్య



రాజేంద్రనగర్: వర్తమానం, కాలమాన పరిస్థితుల నేపథ్యంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం భూముల రక్షణపై విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. విద్యార్థులు, రైతులకు దేవాలయం వంటి విశ్వవిద్యాలయం భూములు కళ్ల ముందే అన్యాక్రాంతం అవుతుంటే చూస్తూ ఊరకోలేమని ఆందోళనకు దిగారు విద్యార్థులు. కానీ, తాజాగా పరిస్థితులపై సమాచార లోపం వారిలో ఆందోళనను మరింత ఉధృత స్థాయికి తీసుకువెళ్లిందని చెప్పాలి. శనివారం అర్థరాత్రి జేసీబీలతో యునివర్సిటీలోని 15 ఎకరాల స్థలంలో వన మహోత్సవంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా మొక్కలు నాటించేందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయం హెచ్‌ఎండిఏ, అటవీశాఖల సహకారంతో చదును చేసే కార్యక్రమం మొదలు పెట్టింది.ముఖ్యమంత్రిచే వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం ఆదివారం ఉదయం ఉంటుందనే సమాచారం శనివారం సాయంత్రమే వెలువడడం, యుద్ధ ప్రాతిపధికన అధికార నుంచి పెద్ద సంఖ్యలో జేసీబీలను రప్పించి చెట్ల తొలగించే కార్యక్రమాన్ని చేపట్టడడంతో మరో భూభక్ష పథకం అమలు కాబోతుందని విద్యార్థి లోకం భావించింది. దాంతో విద్యార్థులు జేసీబీలు చదును చేస్తున్న ప్రాంతానికి తరలి వచ్చి అడ్డుపడంతో పోలీసులు రంగం ప్రవేశం చేసిన వారిని అక్కడి నుంచి పంపించి వేశారు.

**విశ్వవిద్యాలయం భూములు అన్యాక్రాంతం చేస్తే సహించేది లేదు: విద్యార్థులు**

రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం భూముల ఉనికి దెబ్బతీస్తే సహించేది లేదని విద్యార్థులు హెచ్చరించారు. రియల్ ఎస్టేట్ సంస్థ ఆక్రమించినా, ఇతర సంస్థలకు లీజ్ పేరిట ఉన్న భూములు కట్టబెట్టి కనుమరుగు చేసేలా జరుగుతున్న ప్రయత్నాలు మానుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రాత్రి విశ్వవిద్యాలయం ఆవరణలోని బోటానికల్ గార్డెన్ ప్రాంతంలో భారీ వృక్షాలు జేసీబీలతో తొలగిస్తున్న సమాచారం అందుకున్న విద్యార్థి నాయకుడు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు అక్కడకు చేరుకుని అడ్డుకున్నారు. అర్థరాత్రి వేళ ఎందుకు చెట్లు తొలగిస్తున్నారు..? మరో భూ భక్షణకు రంగం సిద్ధం చేస్తున్నారా..? అంటూ అక్కడ ఉన్న అధికారులు, సిబ్బంది, కార్మికులను నిలదీశారు. దాంతో ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అయింది.

## హత్య కేసులో జీవితఖైదు.. ఆపై బెయిల్
# అత్యాచారం కేసులో అరెస్ట్




**ఢిల్లీ** ఇప్పటికే ఒక హత్య కేసులో జీవితఖైదు పడిన వ్యక్తి బెయిల్‌పై బయటికి వచ్చి అత్యాచారం కేసులో అరెస్టయ్యాడు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. హర్యానా రాష్ట్రం ఝజ్జర్ జిల్లా బహదూర్‌గఢ్ మున్సిపాలిటీలోని పటేల నగర్‌ఏరియాకు చెందిన మన్‌జీత్ అలియాస్ మంజా 2009లో ఓ హత్య కేసులో అరెస్టయ్యాడు.అతడితోపాటు అరుణ్ దబాస్ అలియాస్ బిట్టు అనే వ్యక్తికి కూడా జీవితఖైదు పడింది. ఈ ఇద్దరూ కలిసి తమతో కలిసి నేరాలు చేసే మరో వ్యక్తిని హత్య చేశారు. ఈ కేసు విచారించిన చండీగఢ్ హైకోర్టు 2012లో నిందితులిద్దరినీ దోషులుగా తేల్చి జీవితఖైదు విధించింది. ఆ తర్వాత 2015లో మంజా బెయిల్‌పై బయటికి వచ్చాడు.ఇప్పటికే ఓ కేసులో శిక్ష అనుభవిస్తున్నా అతడు తన ప్రవర్తనను మార్చుకోలేదు. గత నెలలో ఢిల్లీలో ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలు జూన్ 11న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితుడి కోసం గాలింపుచేపట్టారు. అయితే 20 రోజులకుపైగా పోలీసుల కళ్లుగప్పి తప్పించుకున్న మంజా ఈ నెల 3న పట్టుబడ్డాడు.హర్యానాలోని తన స్వస్థలానికి నిందితుడు వచ్చినట్లు తెలుసుకున్న ఢిల్లీ పోలీసులు అక్కడికి వెళ్లి హర్యానా పోలీసుల సాయంతో అతడిని అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని ఆదివారం మీడియాకు వెల్లడించారు. నిందితుడిపై గతంలో ఉన్న పెండింగ్ కేసుల గురించి కూడా ఆరా తీస్తున్నామని తెలిపారు.

# సైబర్ మోసాలపై వయోవృద్ధులు అప్రమత్తంగా ఉండాలి




**సైదాబాద్, జూలై 6 :** సీనియర్ సిటిజన్స్‌ను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ పారా వాలంటీర్ పిట్టల సత్యనారాయణ రాజు అన్నారు. సైబర్ క్రైమ్స్‌పై ఆదివారం సైదాబాద్‌లో సీనియర్ సిటిజన్‌కు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ముసుగులో అపరిచిత వ్యక్తులు వీడియా కాల్స్ చేసి మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. అదే విధంగా స్టాక్ ఎక్స్చేంజీలో పెట్టుబడుల పేరుతో స్టాక్, క్రిప్టో, ఫారెక్స్ వంటి పెట్టుబడి ద్వారా అతి తక్కువ కాలంలో అధిక లాభాలను పొందవచ్చంటూ, వాట్సాప్ డీపీ ద్వారా మీ ప్రొఫైల్ ఫోటోలను తస్కరించి వాటిని దుర్వినియోగం పరచటం ద్వారా మీ పరిచయస్తుల నుంచి డబ్బులను పొందుతూ మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. బీమా పేరుతో ఆకర్షణీయమైన నకిలీ ఇన్సురెన్స్ ఏజెంట్ల ముసుగులో కీలకమైన, అతిసున్నితమైన మీ వ్యక్తిగత సమాచారాన్ని రాబట్టి మోసాలు చేస్తున్నారని, అలాగే పేరొందిన కంపెనీల కొరియర్ ఉద్యోగులుగా, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులుగా నటిస్తూ, మీ పార్సెల్స్‌లో డ్రగ్స్, మత్తు పదార్థాలు ఉన్నాయని బెదిరించి మీ నుంచి అందింతగా దోచుకుంటున్నారని తెలిపారు.మరి ముఖ్యంగా పరిచయస్తులుగా నటిస్తూ మీకు పరిచయం ఉన్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని డబ్బులు గుంజే మోసగాళ్లుగా ఎక్కువయ్యారని, మోసాళ్లలపై అవగాహన పెంచుకోవాలని, అపరిచిత వ్యక్తులకు ఎటువంటి వ్యక్తిగత సమాచారం ఇవ్వరాదని, మొబైల్ ఫోన్లలో వచ్చే ఆకర్షణీయమైన ప్రకటనలకు ఆకర్షితులు కావద్దని ఆయన సూచించారు. సైబర్ మోసాల బారిన పడితే, భయభ్రాంతులకు గురికాకుండా వెంటనే 1930 టోఫ్రీ నెంబర్ ఫోన్ చేసి, సైబర్ క్రైం పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి, భరత్‌సింగ్, జగన్ మోహన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, సత్యనారాయణ, ఉమాదేవి, స్నేహలత, నాగమణి, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైలు పట్టాల మధ్యలో పడుకున్న
# బాలుడు, వేగంగా వెళ్లిన రైలు.



**భువనేశ్వర్:** రిస్కీ రీల్ కోసం ముగ్గురు బాలురు ప్రయత్నించారు. ఒక బాలుడు రైలు పట్టాల మధ్యలో పడుకున్నాడు. అతడి మీదుగా రైలు వేగంగా దూసుకెళ్లింది. ఆ తర్వాత అతడు పైకి లేచాడు. ఆ బాలురు సంబరపడ్డారు. వైరల్ అయిన ఈ వీడియో క్లిప్ పోలీసుల దృష్టికి వెళ్లింది. దీంతో ముగ్గురు బాలురను అదుపులోకి తీసుకున్నారు. ఒడిశాలోని బౌధ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ముగ్గురు బాలురు కలిసి వైరల్ రీల్ కోసం ప్రయత్నించారు. పురునపాణి రైల్వే స్టేషన్‌కు సమీపంలోని దాలుపలి సమీపంలో రైలు పట్టాల మధ్యలో ఒక బాలుడు పడుకున్నాడు. వేగంగా వచ్చిన రైలు ఆ పట్టాలపై దూసుకెళ్లింది. ఆ తర్వాత ఆ బాలుడు పైకి లేచాడు. ఈ రీల్ తీసిన వారంతా సంబరపడ్డారు.కాగా, ఈ వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా వైరల్ అయ్యింది. దీంతో పోలీసుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలో ఆ ముగ్గురు మైనర్ బాలురను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 'నేను పట్టాల మధ్యలో పడుకున్నా. రైలు వెళ్తున్నప్పుడు నా గుండె వేగంగా కొట్టుకున్నది. నేను బతుకుతానని ఊహించలేదు' అని ఆ బాలుడు చెప్పాడు. అయితే ప్రమాదకర స్టంట్లు చేయవద్దని యువతను పోలీసులు హెచ్చరించారు.

## హిమాచల్‌ప్రదేశ్‌లో కొనసాగుతున్న వర్షాలు..
# 75కు పెరిగిన మరణాలు



**హిమాచల్ ప్రదేశ్** రాష్ట్రంలో వరుణ బీభత్సం ఇంకా కొనసాగుతోంది. మండి జిల్లాలో భారీ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య 75కు పెరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన రహదారులపై కొండచరియలు విరిగిపడటం, మెరుపు వరదలు, కుంభవృష్టితో పరిస్థితి దారుణంగా మారింది. చాలాచోట్ల సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 240 రహదారులపై రాకపోకలు కష్టంగా మారినట్లు అధికారులు వెల్లడించారు. వీటిల్లో ఒక్క మండి జిల్లాలోనే 176 మార్గాలున్నాయి. హిమాచల్‌ప్రదేశ్‌లో ఒక్కరోజులో 115-204 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 204 మిల్లీ మీటర్లు అంటే అతి తీవ్ర వర్షపాతం కిందకు వస్తుంది. హిమాచల్‌ప్రదేశ్‌లోని కంగ్రా, సిర్మూర్, మండి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.రానున్న 24 గంటల్లో చంబా, కంగ్రా, మండి, శిమ్లా, సిర్మూర్ జిల్లాల్లో మెరుపు వరదలు రావొచ్చని ఐఎండీ హెచ్చరించింది. బిలాస్‌పూర్, హమీర్‌పూర్, చంబా, సిమ్లా, కులూ జిల్లాలో రెడ్ అలర్ట్ ప్రకటించారు. చాలా చోట్ల కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందన్నారు. బలహీనమైన నిర్మాణాల్లో ప్రజలను ఉండొద్దని హెచ్చరించారు. ఐటీబీపీ దళాలు సహాయ చర్యల్లో పాల్గొంటున్నాయి.దీనికితోడు బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ సాయం తీసుకోవాలని మాజీ ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ ప్రభుత్వానికి సూచించారు.

# ఆధ్యాత్మిక గురువు దలైలామాకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు



**టిబెటన్** ఆధ్యాత్మిక గురువు దలైలామాకు ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, సహనం, నైతిక క్రమశిక్షణకు దలైలామా చిహ్నమని అన్నారు. ఆధ్యాత్మిక గురువు, 14వ దలైలైమా 90వ పుట్టినరోజు సందర్భంగా మోదీ శనివారం తన సోషల్ మీడియా ప్లాట్ ఫాం ద్వారా శు భాకాంక్షలు తెలియజేశారు.కాగా దలైలామా 1935లో టిబెట్‌లోని టక్‌సెర్‌లో జన్మించారు. 1959లో టిబెట్‌ను చైనా ఆక్రమించిన తర్వాత భారత్‌లో ఆశ్రయం పొంది అప్పటి నుంచి ధర్మశాలలో నివసిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి, అహింస, మానవతా విలువలను ప్రచారం చేయడంలో ఆయన విశేష కృషి చేస్తున్నారు. దలైలామా జన్మదినం సందర్భంగా మెక్లియోడ్ గంజ్‌లోని టిబెటన్లు ఆదివారం నుంచి వారం రోజులపాటు ఆయన జన్మదిన వేడుకలను జరుప ుకుంటారు.దలైలామా జన్మదిన వేడుకల్లో భాగంగా మతపరమైన సమావేశం, యువజన వేదిక, చలనచిత్ర ప్రదర్శన, టిబెటన్ ఆధ్యాత్మిక గురువు దీర్ఘాయుష్షు కోసం ప్రార్థనలు లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే దలైలామా తన పుట్టినరోజు సందర్భంగా ప్రపంచానికి ఓ సందేశాన్ని అందించారు. మానవ విలువలు, మత సామరస్యాన్ని ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తూనే ఉంటానని చెప్పారు.

# ఎట్టకేలకు బాహ్యప్రపంచంలోకి ఇరాన్ సుప్రీం లీడర్



**టెహ్రాన్:** ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఎట్టకేలకు బాహ్య ప్రపంచంలోకి వచ్చారు. రాజధాని టెహ్రాన్‌లో జరిగి ఒక మతపరమైన కార్యక్రమంలో పాల్గొన్నారు. షియా ముస్లిం క్యాలెండర్‌లో అతి ముఖ్యమైన రోజు అయిన అషురా(మొహర్రం)ను జరుపుకుంటున్న హాలులోకి ఖమేనీ ప్రవేశించారు. దీనికి సంబంధించిన వీడియోలను ఇరాన్ స్టేట్ టీవీ ప్రసారం చేసింది. సాంప్రదాయ నల్లని వస్త్రాలు ధరించిన ఆయన ప్రజల హర్షధ్వానాల మధ్య, అందరినీ పలకరిస్తూ అందులో కనిపించారు. ప్రతి ఏడాది ఖమేనీ ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొంటారు. కాగా, ఇరాన్-ఇజ్రాయెల్ ముగిసిన తర్వాత ఆయన బహిరంగంగా కనిపించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఆయనను చూసి జనాలు పెద్దపెట్టున నినాదాలు చేశారు.ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య 12 రోజులపాటు సాగిన యుద్ధం జూన్ 24న ముగిసింది. ఇదరు దేశాలు కాల్పుల విరమణ ఒప్పందం కుర్చుకోవడంతో యుద్ధానికి తెరపడింది. అయితే ఖమేనీ మాత్రం ఇప్పటి వరకూ బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇజ్రాయెల్ దాడులు తీవ్రతరం కావడంతో ఖమేనీ సురక్షితమైన బంకర్‌లోకి వెళ్లినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తన ఫ్యామిలీతో కలిసి అత్యంత సురక్షితమైన బంకర్‌లో ఖమేనీ తలదాచు కుంటున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అయితే, కాల్పుల విరమణ అమల్లోకి వచ్చి.. యుద్ధం ముగిసినప్పటికీ ఆయన బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడం పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీంతో 'ఖమేనీ ఎక్కడ..?' అంటూ ఇరాన్ ప్రజలు, నేతల్లో ఆందోళన వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో వీడియో ద్వారా దేశ ప్రజలకు సందేశం ఇచ్చారు.

## జూలై 31నుండి వచ్చే నెల 14
# వరకు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ



**కంటోన్మెంట్, జూలై 6 :** యూనిట్ హెడ్ క్వార్టర్స్ కోటా కింద ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జూలై 31 నుండి సెప్టెంబర్ 14 వరకు సికింద్రాబాద్‌లోని ఏఓసీ సెంటర్‌లోని జోగిందర్ సింగ్ స్టేడియం (ఎక్స్ థాపర్ స్టేడియం)లో అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ క్లర్క్, అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ 10వ తరగతి, అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ 8వ తరగతి (హౌస్ కీపర్) కేటగిరీతో పాటు అత్యుత్తమ క్రీడాకారులు (ఓపెన్ కేటగిరీ) పోస్టుల నమోదు కోసం నియామక ర్యాలీ జరగనున్నట్లు అధికారులు తెలిపారు. అత్యుత్తమ క్రీడాకారులు (ఓపెన్ కేటగిరీ) జూలై 31న ఉదయం 6 గంటలలోపు జోగిందర్ సింగ్ స్టేడియంలో స్పోర్ట్స్ ట్రయల్స్ కోసం రిపోర్ట్ చేయాలని, ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్స్, స్విమ్మింగ్, డైవింగ్, వెయిట్ లిఫ్టింగ్‌తో సహా అథ్లెటిక్స్ రంగాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన అత్యుత్తమ క్రీడాకారులు తమ సర్టిఫికెట్లతో పాటు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.అన్ని వర్గాలకు వయోపరిమితి 17½ నుండి 21 సంవత్సరాలు. అగ్నివీర్ జనరల్ డ్యూటీకి విద్యార్హత 10వ తరగతి, మెట్రిక్ ఉత్తీర్ణత మొత్తం 45 శాతం మార్కులతో ప్రతి సబ్జెక్టులో 33 శాతం మార్కులతో ఉత్తీర్ణతతో పాటు చెల్లుబాటు అయ్యే లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న అభ్యర్థులకు డ్రైవర్ అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని చెప్పారు. అగ్నివీర్ క్లర్క్ కోసం, పది, ఇంటర్మీడియట్ పరీక్షలో ఏదైనా స్ట్రీమ్‌లో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించడం, ప్రతి సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులు సాధించడం తప్పనిసరి అన్నారు. మరిన్ని వివరాలకు అభ్యర్థులు సికింద్రాబాద్ ఈస్ట్ మారేడ్‌పల్లి, తిరుమలగిరిలోని ప్రధాన కార్యాలయ ఏఓసీ సెంటర్‌లో కానీ అధికారిక వెబ్‌సైట్‌ని సంప్రదించాలని అధికారులు సూచించారు.

# ఈసీఐ ఓటర్ల జాబితా సమీక్షపై సుప్రీంకోర్టుకు మహువా మొయిత్రా



**న్యూఢిల్లీ:** కేంద్ర ఎన్నికల కమిషన్ బీహార్ లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సమీక్ష ను తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొసవాలు చేశారు. సుప్రీంకోర్టు లో పిటిషన్ వేశారు. బీహార్‌లో చివరిసారిగా 2003లో ఎస్ఐఆర్ నిర్వహించారు. ఈసీఐ బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సమీక్ష అమలును తక్షణం ఆపివేయాలని, ఇతర రాష్ట్రాల్లోనూ ఈసీఐ ఇలాంటి ఆదేశాలు ఇవ్వకుండా సుప్రీంకోర్టు ఆదేశించాలని మహువా మొయిత్రా తన పిటిషన్‌లో అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. ఈసీఐ ఆదేశం పక్షపాతంతో కూడుకున్నదని, రాజ్యాంగవిరుద్ధమని, పేదలు, మహిళలు, వలస ఓటర్లను ఓటింగ్ ప్రక్రియ నుంచి మినహాయించేందుకు ఉద్దేశించినదని ఆమె పేర్కొన్నారు.కాగా, దీనికి ముందు ఎస్ఐఆర్ కోసం ఈసీఐ ఇచ్చిన ఆదేశాలను అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ఇందువల్ల లక్షలాది మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోతారని తెలిపింది. ఎన్నికలు మరో మూడు, నాలుగు నెలల్లో ఉండగా తక్కువ సమయంలో మరోసారి విస్తృత సమీక్ష జరపాలంటూ ఈసీఐ ఆదేశాలు ఇచ్చిందని, ఇందుకు ఎలాంటి కారణాలు లేవని పేర్కొంది. తన పౌరసత్వం గురించి మాత్రమే కాకుండా తన తల్లిదండ్రుల పౌరసత్వాన్ని కూడా పత్రాల ద్వారా నిరూపించాల్సి ఉంటుందని, లేకపోతే ఓటరు పేరును జాబితా నుంచి తొలగిస్తారని తెలిపింది. ఆ ప్రకారం ఎస్సీ, ఎస్టీ, వలస కార్మికులు మూడు కోట్ల మంది ఓటు హక్కు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేసింది. ఈసీఐ ఏమంటోంది?బీహార్‌లో అనర్హత కలిగిన ఓటర్లను తొలగించి, అర్హులైన వారిని జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక విస్తృత సమీక్ష జరపాలని జూన్ 24న ఎన్నికల కమిషన్ ఆదేశాలిచ్చింది. శ్రీఘ్రగతిని అర్బనైజేషన్ చోటుచేసుకోవడం, తరచు జరుగుతున్న వలసలు, కొత్తగా అర్హులైన యువ ఓటర్లు, మరణాల వివరాలు రిపోర్ట్ చేయకపోవడం, అక్రమ విదేశీ వలసదారుల పేర్లు చేర్చడం వంటి కారణాలను ఈసీ ప్రస్తావించింది. ఎన్నికల జాబితా సమగ్రత, కచ్చితత్వం కోసం ఈ సమీక్ష అవసరమని తెలిపింది. ఓటర్ వెరిఫికేషన్ కోసం బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తారని తెలిపింది.

## క్యాన్సర్ రోగి కుమార్తె స్నానం చేస్తుండగా రికార్డ్
# చేసిన వ్యక్తి బ్లాక్‌మెయిల్ చేయడంతో అరెస్ట్



**లక్నో:** ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ కోసం చికిత్స పొందుతున్న తల్లి వెంట కుమార్తె ఉన్నది. అదే వార్డులో భార్య చికిత్స కోసం ఉన్న వ్యక్తి దారుణానికి పాల్పడ్డాడు. ఆ యువతి స్నానం చేస్తుండగా రికార్డ్ చేశాడు. వాటిని ఆమె ఫోన్‌కు పంపి బ్లాక్‌మెయిల్ చేశాడు. ఆ యువతి ఫిర్యాదుతో అతడ్ని అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఈ సంఘటన జరిగింది. క్యాన్సర్‌తో బాధపడుతున్న ఒక మహిళ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. 20 ఏళ్ల కుమార్తె ఆమెకు సహాయంగా వార్డులో ఉన్నది.కాగా, ముజఫర్‌నగర్ చెందిన 22 ఏళ్ల వ్యక్తి భార్య క్షయ వ్యాధితో బాధపడుతున్నది. చికిత్స కోసం ఆ ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యింది. ఈ నేపథ్యంలో క్యాన్సర్ మహిళ ఉన్న వార్డులోకి ఆ వ్యక్తి వెళ్లాడు. ఆమె కుమార్తె స్నానం చేస్తున్నప్పుడు రహస్యంగా రికార్డ్ చేశాడు. ఆ యువతి మొబైల్ నంబర్ సేకరించి ఆ వీడియోలు పంపాడు. తన కోరిక తీర్చాలని బలవంతం చేశాడు. ఆమె నిరాకరించడంతో ఆ వీడియోలు పబ్లిక్‌గా లీక్ చేశాడు.మరోవైపు ఆ యువతికి ఈ విషయం తెలిసింది. దీంతో ఆ వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. శుక్రవారం అతడ్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.కాగా, గత నెలలో అదే ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ వార్డులో చికిత్స పొందుతున్న 13 ఏళ్ల బాలికపై అత్యాచారం జరిగింది. దీనిపై ఆసుపత్రి అధికారులు స్పందించారు. భవిష్యత్తులో ఇలాంటి నేరాలు నివారించేందుకు భద్రతా చర్యలను కఠినతరం చేస్తామని చెప్పారు. అయినప్పటికీ తాజాగా ఈ సంఘటన జరుగడం కలకలం రేపింది.

# ఇద్దరు యువకుల మధ్య స్వలింగ సంపర్క సంబంధం




**ముంబై:** ఇద్దరు యువకుల మధ్య స్వలింగ సంపర్క సంబంధం ఉన్నది. ఆ యువకుడికి దూరంగా ఉంచేందుకు మైనర్ బాలుడి కుటుంబం ప్రయత్నించింది. కలత చెందిన యువకుడు కూల్ డ్రింక్‌లో విషం కలిపి ఆ బాలుడ్ని హత్య చేశాడు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. 19 ఏళ్ల యువకుడు, 16 ఏళ్ల బాలుడి మధ్య స్వలింగ సంపర్క సంబంధం ఏర్పడింది. నాలుగు నెలల కిందట వారిద్దరూ నాగ్‌పూర్ వెళ్లి గడిపారు. ఈ విషయం తెలిసిన మైనర్ బాలుడి కుటుంబం అతడ్ని కట్టడి చేశారు. సంబంధం ఉన్న యువకుడిని కలవవద్దని, మాట్లాడవద్దని చెప్పారు.కాగా, తనకు దూరంగా ఉండటంపై కలత చెందిన యువకుడు ఆ బాలుడ్ని హత్య చేయాలని ప్లాన్ చేశాడు. జూన్ 29న తన వద్దకు రప్పించాడు. కూల్ డ్రింక్‌లో విషం కలిపి ఇచ్చాడు. అది తాగిన బాలుడు వాంతి చేసుకున్నాడు.దూరంగా ఉండటంపై ఆ తర్వాత అక్కడి బెడ్‌పై మరణించాడు.మరోవైపు కుమారుడు కనిపించక పోవడంతో బాలుడి కోసం తండ్రి వెతికాడు. ఆ యువకుడి వద్దకు వెళ్లినట్లు బాలుడి ఫ్రెండ్ చెప్పాడు. దీంతో బాలుడి కుటుంబ సభ్యులు ఆ యువకుడి ఇంటికి చేరుకున్నారు. బెడ్‌పై అచేతనంగా పడి ఉన్న కుమారుడ్ని చూశారు. ఆ పక్కనే ఆ యువకుడు కూడా కూర్చొని ఉన్నాడు.కాగా, డాక్టర్‌ను పిలిపించగా ఆ బాలుడు మరణించినట్లు నిర్ధారించారు. దీంతో అతడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాలుడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్వలింగ సంపర్క సంబంధానికి దూరంగా ఉన్నందుకు బాలుడ్ని ఆ యువకుడు హత్య చేశాడన్న ఆరోపణలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





## మెగాఫోన్ పట్టిన 'కేరాఫ్ కంచరపాలెం' నిర్మాత.. ఇంట్రెస్టింగ్‌గా 'కొత్తపల్లిలో ఒకప్పుడు' టీజర్

'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' లాంటి చిత్రాలతో సూపర్ హిట్‌లను అందుకున్న నిర్మాత ప్రవీణ పరుచూరి ఇప్పుడు మెగాఫోన్ పట్టి దర్శకురాలిగా మారింది. ఆమె దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కొత్తపల్లిలో ఒకప్పుడు దగ్గుబాటి రానా ఈ సినిమాకు సమర్పకుడిగా వ్యవహారిస్తుండగా.. పరచూరి విజయ్ ప్రవీణ ఆర్ట్స్ బ్యానర్‌పై గోపాలకృష్ణ పరుచూరి %ద% ప్రవీణ పరుచూరి నిర్మిస్తున్నారు. రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమా జూలై 18న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాతో మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోనెలను వెండితెరకు పరిచయం చేస్తుండగా.. రవీంద్ర విజయ్, బెనర్జీ, బొంగు సత్తి, ఫణి, ప్రేంసాగర్ తదితరులు కీలక పాత్రలో నటిస్తున్నారు.

## 20 ఏళ్లకే హీరోయిన్‌గా ఎంట్రీ.. 40 ఏళ్ల బాలీవుడ్ స్టార్‌తో సినిమా..

రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ మూవీ దురంధర్ సంజయ్ దత్, ఆర్.మాధవన్, అర్జున్ రాంపాల్, అక్షయ్ ఖన్నా కీలక పాత్రల్లో నటించారు. నేడు (జూలై 6) రణ్‌వీర్ బర్త్‌డే సందర్భంగా దురంధర్ మూవీ టీజర్ రిలీజ్ చేశారు. ఇందులో హీరో మాస్ అవతార్‌లో కనిపించాడు. అలాగే ఓ హీరోయిన్‌ను ఎత్తుకుని తిప్పుతూ కనిపించాడు.

చైల్డ్ ఆర్టిస్ట్ నుంచి హీరోయిన్‌గా..

ఆ హీరోయిన్ మరెవరో కాదు.. చైల్డ్ ఆర్టిస్ట్ సారా అర్జున్. ప్రముఖ నటుడు రాజ్ అర్జున్ కూతురే సారా. సౌత్‌లో బాలనటిగా ఎన్నో సినిమాలు చేసిన ఆమె.. దురంధర్‌తో హీరోయిన్‌గా వెండితెరపై ఎంట్రీ ఇస్తోంది. ఈమె తెలుగులో దాగుడుమూత దండాకోర్ చిత్రంలో రాజేంద్రప్రసాద్ మనవరాలిగా నటించింది. నాన్న మూవీలో విక్రమ్ కూతురిగా మెప్పించింది. తమిళ, హిందీ భాషల్లో పలు చిత్రాలు చేసింది. పొన్నియన్ సెల్వన్ మూవీలో ఐశ్వర్యరాయ్ చిన్ననాటి పాత్రలో మెరిసింది.

20 ఏళ్ల ఏజ్ గ్యాప్

చైల్డ్ ఆర్టిస్ట్‌గా బోలెడంత పాపులారిటీ సంపాదించిన సారా.. అప్పుడే హీరోయిన్‌గా మారడంతో సినీప్రియులు ఆశ్చర్యపోతున్నారు. అందులోనూ 40 ఏళ్ల రణ్‌వీర్‌తో 20 ఏళ్ల సారా కలిసి నటించడంపై అప్పుడే చర్చ మొదలైంది. వీళ్లిద్దరూ జంటగా నటించారా? లేదంటే ఏదైనా మిషన్ కోసం ఇలా కలిశారా? అన్నది క్లారిటీ రావాల్సి ఉందని అభిప్రాయపడుతున్నారు. ఇక ఈ సినిమా డిసెంబర్ 5న విడుదల కానుంది. అదే రోజు ప్రభాస్ ది రాజాసాబ్ మూవీ రిలీజ్ అవుతుండటం గమనార్హం.





## నాకొక ఐడెంటిటీ ఇచ్చారు.. స్టేజ్‌పై సమంత ఎమోషనల్



ఇంటర్నెట్‌డెస్క్: నటి సమంత తానా వేడుకల్లో పాల్గొన్నారు. అభిమానులు చూపిస్తోన్న ప్రేమ పట్ల భావోద్వేగానికి గురయ్యారు. "తానా వేడుకల్లో పాల్గొనడానికి 15 ఏళ్లు పట్టిందంటే నమ్మలేకపోతున్నా. ప్రతి ఏడాది తానా, ఇక్కడ ఉన్న తెలుగువారి గురించి వింటూనే ఉంటాను. నా తొలి చిత్రం 'ఏమాయ చేసావె' నుంచి నన్ను మీ మనిషిలా భావించారు. నాపై ప్రేమను చూపించారు. మీ ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు చెప్పడానికి నాకు ఇన్ని ఏళ్లు పట్టింది" అంటూ శిరస్సు వంచి నమస్కారం చేశారు. "కెరీర్ పరంగా ముఖ్యమైన దశలో ఉన్నాను. ట్రాలాలా పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించా. నిర్మాతగా 'శుభం'తో తొలి అడుగు వేశా. నార్త్ అమెరికాకు చెందిన తెలుగువారు మా చిత్రాన్ని ఎంతగానో మెచ్చుకున్నారు. మంచి ఫలితాన్ని అందించారు. జీవితంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. ఏదైనా తప్పు చేసినా.. మీరు ఎప్పుడూ నా వెంటే ఉన్నారు. అందుకు గర్వపడుతున్నా. ఎక్కడికి వెళ్లినా, ఏం చేసినా, ఏ పరిశ్రమలో పనిచేసినా.. 'తెలుగు ప్రేక్షకులు నన్ను చూసి గర్వపడతారా? లేదా?' అనే ఆలోచిస్తాను. ఇన్నేళ్ల ప్రయాణంలో నాకు మద్దతుగా నిలిచినందుకు ధన్యవాదాలు. మీరు నాకొక ఐడెంటిటీ, కుటుంబాన్ని ఇచ్చారు. 'ఓబేబీ' మిలియన్ డాలర్ క్లబ్‌లోకి చేరడం మీవల్లే సాధ్యమైంది. ప్రాంతాలను బట్టి మీరు నాకు దూరంగా ఉండొచ్చు.. కానీ మీరెప్పటికీ నా మనసులోనే ఉంటారు" అంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. కంటతడి పెట్టుకున్నారు.

## అడివి శేష్ 'డెకాయిట్' షూటింగ్‌లో జాయిన్ అయిన మృణాల్ ఠాకూర్



టాలీవుడ్ యువ నటుడు అడివి శేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్. షానీల్ డియో దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాలో కథానాయికగా మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. ఈ సినిమాను హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలంలో చిత్రీకరిస్తుండగా.. ఇటీవలే విడుదలైన సినిమా పవర్-ప్యాక్డ్ గ్లింప్స్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. అయితే ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంలో నటి మృణాల్ ఠాకూర్ జాయిన్ అయ్యింది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ప్రకటించారు. ప్రస్తుత షెడ్యూల్‌లో మేకర్స్ అడివి శేష్, మృణాల్ ఠాకూర్‌పై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, సునీల్, అతుల్ కులకర్ణి, జైన్ మేరీ ఖాన్, అనురాగ్ కశ్యప్, కామక్షి భాస్కర్లా వంటి ప్రముఖ నటులు కూడా భాగమయ్యారు. ఈ సినిమాకు అడివి శేష్ మరియు షానీల్ డియో సంయుక్తంగా కథ, స్క్రీన్‌ప్లే అందించారు. సుప్రియ యార్లగడ్డ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను నిర్మిస్తుండగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహారిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. భీమ్స్ సెసిరోలియో ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.

## 'లక్కీ భాస్కర్' సీక్వెల్ చేస్తా: వెంకీ అట్లూరి

**హైదరాబాద్:** దుల్కర్ సల్మాన్ హీరోగా దర్శకుడు వెంకీ అట్లూరి రూపొందించిన చిత్రం 'లక్కీ భాస్కర్' బ్యాంకింగ్ సెక్టార్ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం గతేడాది విడుదలై ఘన విజయాన్ని అందుకుంది. ఈ చిత్రానికి సీక్వెల్ తీసే ఆలోచనలో ఉన్నట్లు వెంకీ అట్లూరి తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. 'లక్కీ భాస్కర్'కు తప్పకుండా సీక్వెల్ ఉంటుందన్నారు. సీక్వెల్‌కు సంబంధించిన ఇతర వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. 'లక్కీ భాస్కర్' విజయం తర్వాత సూర్య హీరోగా వెంకీ కొత్త సినిమా రూపొందిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా అధికారికంగా ప్రారంభమైంది. సూర్య 46వ ప్రాజెక్ట్‌గా సిద్ధమవుతోన్న ఈ సినిమాపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "లక్కీ భాస్కర్' సక్సెస్ అయ్యాక బయోపిక్స్ చేయాలని పలువురు నిర్మాతలు నన్ను సంప్రదించారు. కానీ, నాకు మాత్రం వాటిని తెరకెక్కించడం ఇష్టం లేదు. అదే విధంగా థ్రిల్లర్, పీరియాడిక్ చిత్రాలు రూపొందించాలనే ఆసక్తి లేదు. కుటుంబం మొత్తం కలిసి కూర్చొని చూసేలా అందమైన కుటుంబ కథా చిత్రాలను చేయాలనిపించింది. అందుకు అనుగుణంగానే ఇప్పుడు సినిమా చేస్తున్నా" అని అన్నారు. సూర్యకు తాను వీరాభిమానిని అని అన్నారు. సూర్యకు తాను రెండు, మూడు కథలు చెప్పానని.. అందులో నుంచి ఆయన ఒక స్టోరీ ఎంచుకున్నారని తెలిపారు. ఇది పూర్తిగా కుటుంబ కథా చిత్రమన్నారు. తెలుగు, తమిళ భాషల్లో నిర్మితం కానున్న ఈ సినిమా వచ్చే ఏడాది వేసవికి ప్రేక్షకుల ముందుకు రానుంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మమితా బైజు (%మీఎిఎ్ష్ము దీ్ఱుఅయబ%) కథానాయిక. రవీనా టాండన్, రాధిక కీలక పాత్రలు పోషిస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613